అమృతాంజనము
నొప్పులకు
దివ్యామృతము

ఆంధ్రపత్రిక

కె.వీ.ఆర్.గారి
ఆయుర్వేద
మహాభృంగరాజ
తైలము
పెంట్రుకలనురాలనీయదు
తలబాధలనునివారించును

The Andhra Patrika - Madras సంపుటం 43. సంచిక 319 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO శుక్రవారం 22-2-1957 Reg. No. M. 1118 6 పేజీలు 1 అణా

కాశ్మీర్ తీర్మానంపై రష్యా వీటో: అమెరికా కొత్తప్రతిపాదన

దీనికి అదే గతి అని సోవియట్ ప్రతినిధి హెచ్చరిక

సమితి ధర్మసూత్రాలకు విరుద్ధమైన తీర్మానాన్ని ఒప్పుకొనేదిలేదని స్పష్టీకరణ

న్యూయార్కు, ఫిబ్రవరి 20: కాశ్మీర్‌నుగురించి ఆంగ్లో-అమెరికన్ ముఠాలో నాల్గురాజ్యాలు (బ్రిటన్, అమెరికా, ఆస్ట్రేలియా, క్యూబాలు) భద్రతామండలిలో తెచ్చిన తీర్మానాన్ని రష్యా నేడు వీటో చేసివేసింది.

ఆఅనంతరం తిరిగి ఈ నాల్గురాజ్యాలు ఇంకో తీర్మానాన్ని వెంటనే ప్రవేశపెట్టాయి.

రష్యా ప్రతినిధి శ్రీ సోబొలేవ్ ఈ కొత్త తీర్మానాన్ని గూడా ఖండించారు. "కొత్త తీర్మానంలో కొత్త ఏమీ లేదు. పాతతీర్మానంలోని విషయాలే ఇందులోనూ వున్నాయి. భారతదేశం అంగీకారానికి రాని ఏతీర్మానాన్ని మేము ఆమోదించము. దీన్నిగూడా మేము వ్యతిరేకిస్తున్నాము" అని ఖచ్చితంగా చెప్పివేశారు.

శ్రీ సొబొలేవ్ ఈ ప్రకటన అనంతరం మండలి అధ్యక్షుడు సమావేశాన్ని [illegible] వాయిదా వేశారు. అంటే శుక్రవారం [illegible] తెల్లవారుఝామున (మనదేశం కాలమానం) 1-30 గంటలకు ఈ సమావేశం ఆరంభమౌతుంది.

పోతే ఈ నాల్గురాజ్యాల మొదటి తీర్మానాన్ని ఓటుకు పెట్టే ముందు భద్రతామండలి ఈ తీర్మానానికి రష్యా తెచ్చిన సవరణలను అన్నింటిని నిరాకరించారు. సమితి సైన్యాలను కాశ్మీరులో దింపాలి అనే ఆంగ్లో-అమెరికన్ ముఠా ప్రతిపాదనలను తీర్మానంలోంచి తొలగించాలని రష్యా ఈ సవరణలలో కోరింది. భారతదేశం గూడా ఈ విదేశీ సైన్యాల దిగుమతి వాదాన్ని ఖండించింది. అందుకు తన వ్యతిరేకభావాన్ని గూడా ప్రకటించింది. అయినా మండలి సభ్యులలో 9 మంది నాల్గురాజ్యాల తీర్మానానికి అనుకూలంగా ఓటు చేశాయి. అప్పుడు రష్యా ఆ తీర్మానాన్ని వీటో చేసింది. ఒక్క స్వీడన్ మాత్రం ఓటు చెయ్యలేదు. కొలంబియా తీర్మానానికి అనుకూలంగా ఓటు చేసింది.

రెండవతీర్మానంలో ముఖ్యాంశం

ఈ తీర్మానం ఓడిపోయిన వెంటనే అమెరికా ఇంకో తీర్మానాన్ని పెట్టింది అంటే, దీన్ని వారు ముందుగానే తయారుచేసినట్లు తెలుస్తూనేవుంది. ఈ తీర్మానాన్ని అమెరికా ప్రతినిధి శ్రీ జేమ్సుబాల్కో ప్రవేశపెట్టారు.

ఈ తీర్మానంలో సమితి కాశ్మీర్ సంఘం పూర్వం చేసిన తీర్మానాలు, పూర్వ భద్రతామండలి ఆమోదించిన అన్ని తీర్మానాలు, ఉట్టంకించబడినాయి. ఇందులో ప్రధానభాగం ఇల్లా వుంది. "ఈ మండలి, స్వీడన్ ప్రతినిధిని ఇట్లా ప్రార్థిస్తున్నది. కాశ్మీర్ లిగాదా పరిష్కారానికి భారత, పాకిస్తాన్‌ల ప్రభుత్వాలు చేసే ప్రతిపాదనలు పరిశీలించాలి. ఈ పని చేయడంలో భద్రతామండలి పూర్వం చేసిన తీర్మానాలను, సమితి కాశ్మీరీ సంఘం చేసిన తీర్మానాలను దృష్టిలో వుంచుకోవాలి. ఇందుకోసం ఆయన భారతదేశం, పాకిస్తాన్‌కు వెళ్లి, తన కృషినిగూర్చి 1957 ఏప్రిల్ 15 లోగా ఈ మండలికి తన నివేదికను సమర్పించాలి. ఈ కృషిలో మండలి అధ్యక్షుడైన స్వీడన్ ప్రతినిధి శ్రీ జారింగ్‌కు భారతదేశం, పాకిస్తాన్‌లు సహకారం చెయ్యాలి. ఇందుకోసం చెరపాలి."

రష్యా వీటోకు కారణం

అప్పుడు రష్యా ప్రతినిధి శ్రీ సొబొలేవ్ ఈలా అన్నారు. ఇప్పుడు ఓడిపోయిన తీర్మానాన్ని భారతదేశం ఆమోదించలేదు గనుక, మేము వీటో చేశాము. మరి ఈ సమస్యతో భారతదేశానికి వున్న సంబంధం మీకూ, మాకూ లేదు. అంతేగాక ఆ తీర్మానంలో సమితి సైన్యాన్ని కాశ్మీర్‌లో దింపాలన్న

(4 వ పేజీ చూడుడు)

భారతదేశంపట్ల పాశ్చాత్య సామ్రాజ్యవాదుల ధృతరాష్ట్ర ప్రేమ

మన అభివృద్ధిని చూడలేక కాశ్మీర్ సమస్యను రెచ్చగొడుతున్నారని నెహ్రూ ప్రకటన

అకోలా, ఫిబ్రవరి 21: భారతదేశం ఎన్నడూ ఏ విదేశీ సైనికుణ్ణి తన నేలమీద అడుగుపెట్ట నివ్వదు. ఈ తన విధానం ఫలితం ఏమైనా కావచ్చు; గాని, విదేశీ సైన్యం కాలుమోపడానికి ఏ పరిస్థితిలోను ఆమోదించదు అని ప్రధానమంత్రి నేడు ఇక్కడ ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతూ స్పష్టం చేశారు.

ఈసభకు దాదాపు 4 లక్షలమందికి పైగా జనంవచ్చారు. ఇంతటి మహా జనాన్ని సంబోధించి శ్రీ నెహ్రూ ఈలాఅన్నారు: "ఏమి జరిగినా, ఈ మావిధానంవల్ల ఎటువంటి ఫలితాలు ఉప్పతిల్లినా, మేమిమాత్రం విదేశీ సైన్యాన్ని మాదేశంలో అడుగుపెట్ట నివ్వము. ఈసంగతిని ప్రపంచంఅంతా గ్రహించడం మంచిది."

శ్రీ నెహ్రూ ఈమాటలతో ఆమహా జనంలో ఉత్సాహం అతిరేకం అయింది. హర్షధ్వనాలతో ఆవేశం మార్మోగింది. మళ్లీ హర్షధ్వానాలు చెలరేగగా ప్రధానమంత్రి, "కాశ్మీర్ మీద ఈసారిదండయాత్ర జరిగితే, అది కాశ్మీర్ మీద దండయాత్రకాదు; భారతదేశంమీద దండయాత్ర" అన్నారు.

కాశ్మీర్‌పైదాడి భారతదేశంపైదాడి

ఇప్పుడు తాను ప్రకటించిన విధానం యొక్క లక్షణంఏమిటో బాగా అర్థం చేసుకోవలసిందని ప్రధానమంత్రి భారతప్రజను కోరారు. ఈ మనవిధానాన్నిగూర్చి ప్రజలు జాగ్రత్తగా ఆలోచించాలి. ఇందువల్ల ఏమిజరిగేది గ్రహించాలి. దీన్నిఫలితం ఏమిటో అర్థంచేసుకోవాలి. ఈకాశ్మీర్ సమస్యను పురస్కరించుకొని, ఏదేశం మనమీద దండయాత్రచేసినా, అది భారతదేశం అంతటిమీద దండయాత్ర జరిగినట్లేఅర్థం; ఆకాశ్మీర్‌మీదనే జరిగినా, భారతదేశం, అంతటిమీద జరిగినట్లే మనంభావిస్తాము. అందుకే, ప్రజలకు ఈఅన్నిసంగతుల విశదంగా అర్థంచేసుకోవలసిందని, ఆలోచించవలసిందనీ కోరుతున్నాను అన్నారు.

ఏది ఎట్లాజరిగినాసరే, విదేశీసైనికుణ్ణి మాత్రం మనభారతభూమిలో ఇకకాలు పెట్టనివ్వదలచుకోలేదు. పూర్వం విదేశీ సైన్యాలు కాలుపెట్టడం, దేశం విదేశీ రాజ్యాల ఏలుబడిలోకిపోవడం, అప్పటినుంచి కొన్నిశతాబ్దాలపాటు ఆవిదేశీ సైనికుల పదధ్వనులను వినలేక, వినలేక, నికి పోవడం, ఒకసారి జరిగిపోయినాయి. ఇక అటువంటి దౌర్భాగ్యాన్ని మన యీదేశానికి ఎన్నడూ పట్టనియ్యం.

ప్రధానమంత్రి ఈ తమప్రసంగంలో నాల్గురాజ్యాల తీర్మానాన్ని రష్యా వీటో చేసిన సంగతినిగూర్చిగూడా మాట్లాడారు. తిరిగి అటువంటి తీర్మానాన్నే, ఆ నాల్గురాజ్యాలు, ప్రతిపాదించిన సందర్భాన్నిగూర్చిగూడా తెలియజేశారు. కొన్నిపెద్దరాజ్యాలు భారతదేశంపట్ల ఇటువంటి వైఖరి వహించి, ఈ ఇల్లాప్రవర్తించడంచూస్తూవుంటే, నాకు మహాకష్టం కలుగుతున్నది. అసలుసంగతుల వదిలిపెట్టి, పైపైని విసరులనుగురించి శ్రద్ధవహిస్తూవుండటం చూస్తూవుంటే, బాధ అనిపిస్తోంది.

భారతదేశంలో సమితి సేనలను ప్రవేశపెట్టాలని ఈ తీర్మానాన్ని తెచ్చిన ఈరాజ్యాలు, ఇవి భారతదేశాన్ని పాలించడం కోసం రావడం లేదని ఒకవాదన చేశాయి. పైకి, అది బాగానే వుంది. వుంటుంది. అందరికీ అర్థం గూడా అవుతుంది. అయితే ఇందులో ఇది ముఖ్యవిషయం కాదు. ముఖ్యవిషయం ఈ తీర్మానాన్ని ప్రతిపాదించిన వారి మనస్సులలో ఏమివుంది అన్నది. ఆ మనస్సులు ఎటువంటివి, అన్నది. ఇప్పుడు ఈ విషయాన్ని గూర్చి నేను వివరించదలచుకోలేదు. దీన్నిగూర్చి చర్చించడం గూడా ఇప్పుడు నాభావం కాదు. ఏది ఏమైనా, భారతదేశంలో పరాయివాడి సైనికులను ఎన్నడూఅడుగుపెట్టనివ్వం. అది మన అందరి ధర్మం, ఆధర్మం పవిత్రమైంది.

బ్రిటన్, మరికొన్ని దేశాలు, ఈ దేశంలో, స్వాతంత్ర్య సముపార్జనకు పూర్వం అనుసరించిన విధానాలనే, ఇప్పుడుగూడా అనుసరిస్తూ వుండటం, అప్పటి వంటి తుచ్ఛమైన ఎత్తులను ఇప్పుడు గూడా అనుసరిస్తున్నారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదులు, మన ప్రజలలో విభేదాలు తెచ్చిపెట్టడానికి ప్రయత్నించారు; ఇప్పుడు ప్రయత్నిస్తున్నారు. హిందువుల మధ్య, మహమ్మ

(5 వ పేజీ చూడుడు)

రాష్ట్రపతిగా ఈసారి రాధాకృష్ణ ఎన్నిక

ఉపరాష్ట్రపతి పదవికి శ్రీ జగ్‌జీవన్‌రామ్ పేరు సూచన

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20: ఎన్నికలు ముగిసిన తరువాత ఏప్రిల్ నెలలో భారత రిపబ్లిక్ నూతన అధ్యక్షుని ఎన్నిక జరుగుతుంది. ఈ పర్యాయం అధ్యక్షుడుగా దక్షిణ భారతదేశానికి చెందినవారిని ఎన్నుకోవాలని ఇక్కడి విజ్ఞులు అభిప్రాయపడుతున్నారు. ఉపాధ్యక్ష పదవికి జగ్జీవన్ రాం తగిన వ్యక్తి అని ఉన్నతవర్గాలలో భావిస్తున్నట్లు తెలిసింది.

డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఇప్పటికి ఏడున్నర సంవత్సరాలుగా దేశానికి సేవచేస్తున్నారు. వారినే మరి ఐదు సంవత్సరాల పర్యంతం ఈ భారం వహించమని కోరడం న్యాయంకాదని ఇక్కడి అభిజ్ఞవర్గాలవారు భావిస్తున్నారు.

డా॥ రాజేంద్రప్రసాద్ తరువాత డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆపదవి అలంకరించి ఈ గురుతరమైన బాధ్యత నిర్వహించాలని అందరు కోరుతున్నారు. అధ్యక్షపదవి అలంకరించడానికి తగిన అనుభవం సంపాదించుకొనడానికి డా॥ రాధాకృష్ణన్ కొలది సంవత్సరాలుగా అవకాశాలు కల్పిస్తూ, వారిని అందుకు 'తర్ఫీదు' చేయడం జరుగుతున్నది. డా॥ రాధాకృష్ణన్ అధ్యక్షుడుగా ఎన్నిక అయితే దక్షిణంలో ఔత్తరాహుల ప్రాబల్యంపట్ల ఉన్న అపోహలుకూడా చాలవరకు తొలగిపోగలవు.

ఉపాధ్యక్షపదవి

ప్రస్తుతం రిపబ్లిక్ ఉపాధ్యక్షుడుగా ఉన్న డా॥ రాధాకృష్ణన్ అధ్యక్షుడుగా ఎన్నిక అయ్యేపక్షంలో ఉపాధ్యక్ష పదవి అలంకరించడానికి శ్రీ జగ్‌జీవనరామ్‌కన్న తగిన వ్యక్తి దేశంలో లేరనే అభిప్రాయం ఉన్నతవర్గాలవారిలో పాదుకొని ఉన్నది. శ్రీ జగ్‌జీవన్ రామ్ ఇప్పటికి పది సంవత్సరాలుగా కేంద్రప్రభుత్వం మంత్రి పదవి నిర్వహిస్తూన్నారు.

దేశ విభజనకు పూర్వం ఏర్పడిన తాత్కాలిక ప్రభుత్వంలో 1946 సెప్టెంబరు 2 వ తేదీని శ్రీ జగ్‌జీవన్ రామ్ మొదటిసారి మంత్రిత్వం స్వీకరించారు. ఈ ఎన్నికలలో పోటీ లేకుండా తన నియోజకవర్గంనుంచి లోక్‌సభకు ఎన్నికకావడం ప్రజలకు ఆయనపట్ల ఉన్న సద్భావానికి, ఆయన పలుకుబడికి రాక్షణం. శ్రీ జగ్‌జీవన్ రామ్‌కు ఉపపదవికన్న ఉన్నతమైన స్థానం ఆయన సేవకు తగిన విధంగా గౌరవించాలనే అభిప్రాయంకూడా కాంగ్రెసు వర్గాలలో బలంగా ఉన్నది. ఆయన వేదవ్యాల్లు తరగతులకు చెందిన వారు కావడం అంతర్జాతీయంగా భారతదేశ ప్రతిష్ఠ ఇనుమడింప చేయడానికి కూడా దోహదం ఇవ్వగలదు.

ఎన్నిక పరిస్థితి

భారత రిపబ్లిక్ అధ్యక్షుని ఎన్నికకు నియోజకవర్గం స్వరూపం సహజంగానే ప్రస్తుతం దేశంలో అంతటా జరుగుతున్న ఎన్నికల ఫలితాలమీద ఆధారపడి

(5 వ పేజీ చూడుడు)

మేషినరీ అమ్మకం

పరిశోధిగా దిగుమతైన వాన్-ఎల్టాన్ పెర్కిన్స్ 5-6 కైపు డీజల్ యింజన్లు రెడీస్టాకునుండి దొరకును. వివరములకు:
MODERN ELECTRIC CO.,
301, Linghi Chetty Street, Madras-1.

దక్షిణ రైల్వే

మద్రాసు డివిజను

1957 ఏప్రిల్ 1 వ తేదీనుండి 1957 డిసెంబరు 31 వ తేది వరకు మద్రాసు డివిజనులో 'A', 'B', 'C', 'D', 'E', 'F', 'G', 'H', 'T', తొమ్మిది డివిజన్లలో తొమ్మిదిచెలలో ప్రోగుపడిన యింజను బూడిద, ఆర అంగుళము అంతకుమించిన పరిమాణము గలవి బోనుమీగతా కాలిన బొగ్గు ముక్కలు, కొనుటకుగాను టెండర్లు కోరబడుచున్నవి.

కాంట్రాక్టు పరతులలో కూడిన టెండరు ఫారములు వగైరాలు నెలకు 1 కి రూ 8 చెల్లించి డివిజనల్ సూపరింటెండెంటు ఆఫీస్, (మెకానికల్ బ్రాంచి) రాయపురం, మద్రాసు-13 వారి ఆఫీసు నుండి పొందవచ్చును (దీనికి చెల్లించిన డబ్బు ఏ పరిస్థితులలోను వాపసు చేయబడదు) 1957 మార్చి 6 వ తేది తరువాత టెండరు ఫారములకు వచ్చు మణియార్డర్లు ఆఫీస్ వారిచే తీసుకొనబడవు. 1957 మార్చి 1 వ తేదినుండి టెండరు ఫారములు ఈ ఆఫీసునుండి పొందవచ్చును.

ప్రతి సెక్షనుకు టెండరులో సూచించిన విధముగా బయానా మొత్తం డిపాజిట్టుగా చీఫ్ క్యాషియర్, పార్క్ టౌన్, మద్రాసు-3 వారిచే 1957 మార్చి 11 వ తేది మ. 3 గంటల వరకు టెండర్లనుండి తీసికొనబడును.

డివిజనల్ సూపరింటెండెంటు, (మెకానికల్ బ్రాంచి) దక్షిణరైల్వే, రాయపురం, మద్రాసు-13 వారికి 1957 మార్చి 14 వ తేది మ. 3 గంటల లోపుగా టెండర్లు సీల్డుకవర్లలో దాఖలు చేయవలెను.

ఇన్‌కంట్రాక్టు ఆఫీసు సీలుగల ఒరిజినల్ ఇన్‌కంట్రాక్టు క్లియరెన్స్ సర్టిఫికేటు టెండరుతో జతపరచి పంపవలెను.

(సం) ఆర్. గోపాలకృష్ణన్
డివిజనల్ సూపరింటెండెంటు
రాయపురం, మద్రాసు-13
18-2-1957

అతిమూత్ర వ్యాధి నెమ్మదించును

మూత్రంలో చక్కెర పోవటం అతిమూత్ర వ్యాధి (DIABETES) అంటారు. ఇది ఎంత ప్రమాదకరమైన వ్యాధి అంటే, దీని బారిపడినవారు ఆరోజుకారోజు మృత్యువుకు అవస్థపడుతుంటారు. ఈ జబ్బు లక్షణాలలో ముఖ్యమైనవి ఎక్కువగా దాహం, ఆకలి, తరచుగా చెక్కెరతోగాని, లేక చక్కెర లేకుండగాని మూత్రం బయటకు వెడలటము, దురద మొదలైనవి. వీనస్ ఫారమ్ అనేక సంవత్సరములు పరిశోధనం పరిక్షలతో తయారు కాబడినది. దీన్ని వాడటంవల్ల వేనకు వేలమందిమృత్యుముఖమునుండి బయటపడ్డారు. దీన్ని వాడితే రెండవలేక మూడవరోజు నుండే మూత్రంలో చక్కెర తగ్గించి, అత్యధిక మూత్రం కూడా నివారిస్తుంది. మూడురోజుల తర్వాత మీకు బాగా తేలిక ఇస్తుంది. దీనికి పత్యంలేదు, ఇన్‌జెక్షన్లు అవసరం లేదు. వివరములు గల ఇంగ్లీషు కరపత్రానికి వ్రాయండి. ఉచితంగా పంపెదము.

50 బిళ్లలు బుడ్డి ఖరీదు రు. 6-12-0 లు.
ప్యాకింగు పోస్టేజి ఉచితము.

Venus Research Laboratory (A.P.)
P. O. Box No. 587. Calcutta

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు

ఈదిగువ వివరించిన పనికి డివిజనల్ సూపరింటెండెంటు, దక్షిణరైల్వే గుంటకల్ వారు సీలువేసిన పర్సంటేజి షెడ్యూలు టెండర్లు వేస్తారుగా 1957 మార్చి 9-వ తేదీ శనివారం మ. 12 గంటలు దాటకుండా చేరేటట్లు పంపాలని కోరుచున్నారు.

వరుస నెం.	డివిజను	పనిపేరు	కంట్రాక్టు విలువ సుమారు మొత్తం	చెల్లించవలసిన, బయానా మొత్తం
1.	గుంటకల్ -	గుంతకల్లులో రైల్వే ఆసుపత్రికి అదనపు వసతికై కట్టబోవు భవనమునకు.	రు. 40,755	రు. 2,038

2. టెండర్లు నిర్ణయించిన ఫారములో పంపవలెను. డివిజనల్ సూపరింటెండెంటు దక్షిణరైల్వే, గుంటకల్ వారి ఆఫీసునుండి ఫారము ఒకటికి రు. 10 (పదిరూపాయలు మాత్రం), మైసూరులోనున్న డివిజనల్ అక్కౌంట్సు ఆఫీసర్ గుంటకల్, లేదా చీఫ్ క్యాషియర్ దక్షిణరైల్వే మద్రాసువారికిగాని, లేదా దక్షిణరైల్వేమీద యేస్టేషన్ మాస్టరుకుగాని ప్రతి ఫారం ఖరీదుక్రింద చెల్లించి, పొందిన రశీదును దాఖలుచేసి, ఫారములు పొందవచ్చును. ఏ పరిస్థితులలోనూ టెండరుఫారము ధర వాపసు యిచ్చేదిలేదు. టెండరు ఫారము యితరులకు మార్చరాదు. అదనపు కాపీలు ఉన్నచో ప్రతి కాపీ 1-కి రూ 2 చొ॥న చెల్లించి పొందవచ్చును.

3. టెండరు ఫారములు 1957 మార్చి 8 వ తేదీ శుక్రవారం మ. 3 గంటల వరకు మాత్రమే జారీ చేసెదరు.

4. పైన చూపిన బయానా సొమ్ము ముందుగానే మైసూరులోనున్న గుంటకల్ డివిజనల్ అక్కౌంట్సు ఆఫీసర్, లేదా చీఫ్ క్యాషియర్, దక్షిణ రైల్వే మద్రాసువారికి 1957 మార్చి 6 వ తేదీ బుధవారం మ. 12 గంటలు దాటకుండా చెల్లించి, పొందిన రసీదును టెండరుతో పంపవలెను. డిమాండ్ డ్రాఫ్టు లేదా చెక్కు వగైరా టెండరుకు జతపర్చరాదు.

5. టెండరుదారు టెండరుతో రాబడిపన్ను చెల్లించిన సర్టిఫికేట్ పంపాలి.

6. బయానా సొమ్ము మొత్తము కంట్రాక్టు సుమారు విలువమీద 5% ఉండును. అంగీకరించిన టెండరుకు సెక్యూరిటీ డిపాజిట్టుకుగానూ, జయం పొందిన టెండరుదారు కంట్రాక్టు విలువమీద 10% వంతున బయానా సొమ్ముతో చెల్లించవలసి వుంటుంది.

7. డివిజనల్ సూపరింటెండెంటు దక్షిణరైల్వే గుంటకల్ వారి ఆఫీసువద్ద మార్చి 11 తేది 1957 సోమవారము మ. 2 గంటలకు టెండర్లు తెరిచెదరు.

8. ఏ కారణములు తెలుపకయే దాఖలైన టెండర్లలో యేదేని టెండరునుగాని, లేక ప్రతి టెండరును, లేదా భాగముగాని నిరాకరించు అధికారము డివిజనల్ సూపరింటెండెంటు ఉంచుకొనివున్నారు, అన్నింటికన్నా తక్కువ టెండరును లేదా ఏదైనా టెండరును, లేదా భాగమును ఆమోదించే బాధ్యత వారికి లేదు.

భారత ప్రభుత్వం ఆహారశాఖ

టెండరు నెం. CL. 1/1550/57-A.3. 1957-58 సం॥లో భారత ప్రభుత్వముచే మద్రాసు పోర్టువద్ద దిగుమతి చేయబడు ఆహార వస్తువులు, ఎరువులు, సంచారార, తినతిర వస్తువులను హాండిలింగ్ చేయుటకు లేబర్ మరియు ట్రాన్స్‌పోర్టు కంట్రాక్టర్లను నియమించుటకు గాను రీజనల్ డైరెక్టరు (ఫుడ్) సదరన్ రీజియన్, మద్రాసు వారిచే టెండర్లు కోరబడుచున్నవి. ఈ టెండరు నోటీసు రిఫరెన్స్ సూచించుచు టెండర్లు టెండర్ల ఫారముల మీద 11-3-57 సా. 4 గంటలలోగా పంపవలెను. టెండర్లు యితరులకు మార్చికూడదు. సదరు టెండరు ఫారములు నెం. 20 లజ్ ఎకౌన్సు, మైలాపూరు, మద్రాసు-4 లో నున్న పైవారి ఆఫీసు నుండి ఫారము 1 కి రూ. 5 వంతున రొఖ్కముగా చెల్లించవలెను. చెల్లించినడబ్బు వాపసుచేయబడదు.

DA-401(33)

తిరువాన్కూరు రబ్బరు వర్క్సు తిరువేంద్రం.

పనితనమునకు, నాణ్యతకు మారోపెన్ ప్రసిద్ధికెక్కినవి.

సక్షన్, డెలివరీ, న్యూమేటిక్ మొదలైనవాటి అన్నింటికి దొరకును.

ఇన్‌సక్షన్ షీటింగులు, గేరిపైర్లు, సైకిల్ టైర్లు, వంగినహాన్సెస్, వాషర్స్, రింగ్స్, కుషన్లు వగైరాలు తియారు చేయువారు

ఆథరైజ్డ్ డిస్ట్రిబ్యూటర్స్:
KANARICH & Co.
11, General Patters Road,
Mount Madras - 2.

టెండరు నోటీసు

పశ్చిమగోదావరి జిల్లా తణుకు తాలూకా కాకితేరు గ్రామపంచాయతీ ఏరియాలోని S. R. రోడ్డు నుంచి, గ్రామ సెంటరువరకు, 4 ఫర్లాంగులు మెటలు వేయుటకు. 7000/- లున్నూ. గ్రామ సెంటరులో రేడియో రూము కట్టుటకు 2,700/- లున్నూ అయ్యి ఎస్టిమేట్లు ప్రకారం ది 8-3-57 తేదీ ఉదయం 12 గంటలలోపులో పంచాయితీ ఆఫీసు వద్ద టెండర్లు తీసుకోబడును. వివరములు ఆఫీసులో తెలుసుకోవలెను. పని మార్చి ఆఖరుకు పూర్తిచేయవలెను.

ధరావతు 100 కి 5-0-0.

జవ్వాది రాధాకృష్ణమూర్తి,
కాకితేరు పంచాయితీ ప్రెసిడెంటు.

రీ టెండరు నోటీసు

తణుకు తా॥ ఖండవల్లి పంచాయితీకి ఈ దిగువ దాఖలారోడ్ రీ మెటలు చేయుటకు సీలు వేయబడిన టెండర్లు యీ దిగువ సంతకము గల వారిచే ది 6-3-57 వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు తిరిగి తీసుకొనబడును. టెండరు ఫారం ఖరీదు రు. 1-0-0 చెల్లించి టెండరులో జతపరచవలెను. టెండర్లు ఆరోజునే సాయంత్రము 4-30 గంటలకు టెండరుదార్ల సమక్షమున తెరువబడును. యితర విషయములు ఆఫీసు పనిచేయు వేళలందు తెలుసుకొనవచ్చును.

నెం. 1. పనియొక్క పేరు:-బ్యాంక్ కెనాల్ రోడ్ రీ మెటల్ చేయుటకు.
పని విలువ:-రు. 10,000/-
ధరావతు మొత్తం:-రు. 500/-
(Sd) కె. నాగేశ్వరరావు, 18-2-57.
కార్యనిర్వాహక అధికారి.
గ్రామపంచాయితీ, ఖండవల్లి. పి॥ గో॥

పంచాయతీల పన్నులు

గ్రామ మునసబులు వసూలుచేయాలి

స్థానికసంస్థల మంత్రి సూచన

తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 16: "గ్రామ మునసబులు భూమి శిస్తులను వసూలుచేస్తున్నట్లుగానే ఆర్థికస్థోమతలేని పంచాయతీల పన్నులు కూడా వసూలుచేయవచ్చును. అయితే ఈ విధానం ఎంతవరకూ ఆచరణయోగ్యమో ప్రభుత్వం పరిశీలిస్తోంది." అని ఆంధ్రప్రదేశ్ స్థానికసంస్థల మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నిన్న ఇక్కడ జరిగిన తాలూకా పంచాయతీల మహాసభలో ప్రసంగిస్తూ సూచించారు.

సభకు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు చింతలపాటి వరప్రసాదమూర్తిరాజు (శాసనసభ్యుడు), తుమ్మలపల్లి వీరభద్రరావు (జిల్లా హరిజన సేవక సంఘాధ్యక్షుడు), వెలగలదానిరెడ్డి, మంచాల గరట్రాజు, తాడేపల్లి మునిలయ్య ప్రభృతులు హాజరయ్యారు. పిప్పర పంచాయతీ అధ్యక్షుడు శ్రీ తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి నాయకులిద్దరికీ స్వాగతం పెప్పారు.

తాలూకా పంచాయతీల సంఘాధ్యక్షుడు శ్రీ నల్లజర్ల రమారావు మంత్రికి స్వాగతపత్రం సమర్పించారు. కార్యదర్శి శ్రీ వేమూరి గోపాలకృష్ణమూర్తి వినతిపత్రం సమర్పించారు. వినతిపత్రంలో ఇలా ఉంది: "అనేకతగాదాలకు కారణమవుతున్న మహిళా సభ్యురాలిని కోఆప్టు చేసుకునే పద్ధతిని రద్దుపరచి, పంచాయతీలలో స్త్రీలకు ప్రత్యేక స్థానాలు ఏర్పాటుచెయ్యాలి. పంచాయతీల సరిహద్దులలోఉండే చెరువులలోని చేపలను వేలంవేయించుకునే అధికారం పంచాయతీలకు వప్పగించాలి. అంతే కాకుండా గ్రామాలలో పండే అన్నిరకాల ధాన్యాలమీద కొనుగోలు పన్ను విధించే అధికారం కూడా ఇచ్చి ఆర్థికాభివృద్ధికి తోడ్పడాలి. జిల్లా ప్రణాళికా సంఘంలోను, ప్రాంతీయ అభివృద్ధిశాఖలోను పంచాయతీలకు తగిన ప్రాతినిధ్యం కల్పించి భూమి శిస్తులో 12½ శాతం అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణకోసం ఇవ్వాలి."

మంత్రి తమ సమాధానంలో ఇలా చెప్పారు: "పంచాయతీలను ఆర్థికంగా పటిష్టం చేసుకుని గ్రామాలలోని ప్రజల అవసరాలను తీర్చేందుకు కృషి చెయ్యాలి. అయితే కొన్ని పంచాయతీలు ఆర్థికంగా బలహీనంగా ఉన్నమాట వాస్తవమే. అందువల్ల నే ప్రభుత్వం పంచాయతీలకు కొన్ని ప్రత్యేకాధికారాలు, కొంత బాధ్యత వప్పగించాలని యోచిస్తోంది."

"గ్రామాలలో సాధారణంగా వర్గాలు ఉంటూనే ఉంటాయి. కానీ కొన్ని ప్రదేశాలలో పంచాయతీలకు ఎగ్జిక్యూటివ్ ఉద్యోగికీ సఖ్యత కుదరటం లేదు. ఎగ్జిక్యూటివ్ ఉద్యోగి తమపై అధికారం చెలాయించకుండా ఉండేట్టు పంచాయతీ సంఘాలు కృషి చెయ్యాలి. పుంతలు, పొరంబోకులు, చెరువులు మొదలైన వాటిపై వచ్చే ఆదాయాన్ని పంచాయతీలకు వప్పగించాలని ప్రభుత్వం యోచిస్తోంది."

సభాధ్యక్షుడు మాట్లాడుతూ ఇలా చెప్పారు: "గాంధీ మహాత్ముడు కలలు కన్న గ్రామ స్వరాజ్యం స్థాపించాలని కాంగ్రెసు అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ కృషి చేస్తోంది. అందువల్ల నే ప్రణాళికా సంఘాలలో పంచాయతీలకు హెచ్చు ప్రాతినిధ్యం ఇవ్వటం జరిగింది. ప్రభుత్వ పంచాయతీలకు చేస్తున్న వివిధ రకాల సహాయాన్ని అవిచ్ఛిన్నంగా వినియోగించుకోవాలి. రెండవ పంచవర్ష ప్రణాళిక పూర్తి అయ్యేసరికి పంచాయతీలకు ఇతోధికంగా అధికారాలు లభిస్తాయి. గిద్దలూరు పంచాయతీ స్థానిక అభివృద్ధి పనులక్రింద ప్రభుత్వం ఇచ్చే సహాయాన్ని సద్వినియోగం చేసుకుని విశాలమైన రోడ్లు నిర్మింపజేసింది. రాష్ట్రంలో ఉన్న పంచాయతీలన్నీ కూడా ఆ విధంగా పని చెయ్యాలి."

ముదునూరులో దొంగ సారా స్వాధీనం

తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 18: అత్తిలి పోలీసు సబ్-ఇన్‌స్పెక్టరు శ్రీ వాడేపు రామచంద్రుడు తమ సిబ్బందితో యీ నెల 14 తేదీన ముదునూరు గ్రామంపై దాడిచేసి, 25 గాలన్ల ఊట, 8 గాలన్ల కాపు సారాస్వాధీనపర్చుకొన్నారు. ఈ సందర్భంలో 6 గురిని అరెస్టు చేశారు. (స్వ. వి.)

మండిమార్ ఆలంకు వెళ్లేరోడ్లపై రద్దీ తగ్గింపు

హైదరాబాదు, ఫిబ్రవరి 19: హైదరాబాదులోని మండిమార్ ఆలంకు వెళ్లే నాలుగు బాటలూ చాలా రద్దీగా ఉంటున్నవి. రద్దీని తగ్గించి రాకపోకల ఇబ్బందులను నివారించడానికి వీలుగా ఈ నాలుగు బాటలలోనూ మధ్యాహ్నం 4 నన్నైంటి నుంచి సాయంకాలం అరింటి వరకూ లారీలు బళ్ళతో సహా వచ్చేవీ తిరగరాదని నగరపోలీసు కమిషనరు ఉత్తర్వులు జారీ చేశారు.

అగ్ని ప్రమాదాల్లో దాదాపు లక్షరూపాయిలఆస్తినష్టం

భానుముక్కలలో

అత్కూరు, ఫిబ్రవరి 18: కర్నూలు జిల్లా అత్కూరు పట్టణానికి 6 మైళ్ళ దూరంలో ఉన్న భానుముక్కల గ్రామంలో క్రిందటి గురువారం మధ్యాహ్నం అగ్ని ప్రమాదం సంభవించింది. వ్యవసాయ కూలీలపేట అంతా తగులబడిపోయినది. 150 కొట్టాలు, 2 ఇళ్లు, 2 బర్రెలు, ఒక ఎద్దు, కొన్ని వామి దొడ్లు దహించుకొనిపోయి సుమారు 40 వేల రూ. నష్టం సంభవించినదని అధికారులు అంచనా వేశారు.

సంధ్యాలనుండి అగ్నిమాపక దళం రాత్రి 12-30 గం అగ్రహారం చేరుకునే సరికి కూలీలపేట అంతా తగులబడడం పూర్తి అయినది.

గ్రామంలో అగ్ని బాధితుల సహాయార్థం వెంటనే గంజి కేంద్రం నెలకొల్పి, ఇంద్లు కట్టుకొనడానికి తగు సహాయం చేయవలసిన అవసరం ఉన్నదని ప్రజలు ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తున్నారు.

బాపట్లలో

బాపట్ల, ఫిబ్రవరి 19: ఈ గ్రామంలో రగంపేటలో ఒకరు కౌణం (సాయిబాబా ఫొన్సీ స్టోర్సు) నిన్న రాత్రి తగులబడి పోయినది. తెల్లవారు జాము 2 గం దాటిన తర్వాతి ఎవరో ఆమంటలు చూచి యజమానులకు చెప్పారు. దుకాణంలో ప్రవేశించడంకానీ, మంటలు ఆర్పడంకానీ సాధ్యం కాలేదు. మంటలు క్రమంగా అధికమై దూలాలు కూడా తగులబడి ఇల్లు కూలిపోయినది. అది డాబా యిల్లు, 10 వేల రూపాయల కిమ్మత్తు కలిగిన ఇల్లు, 15 వేల రు. విలువ కలిగిన సరకులు పరశురామ ప్రీతి అయినవి.

కొవాలని ఎవరో ఆదుకొణానికి నిప్పు ముట్టించారనే అనుమానంవున్నది. పోలీసులు తగులబడిన ప్రదేశం పరిశీలించి దర్యాప్తుచేస్తున్నారు. స్వ. వి.

ప్రజోపయోగమైన డబ్బే డబ్బు

గిరిరాజ్ కాలేజిని ప్రారంభిస్తూ త్రివేది హితవు

నిజామాబాద్, ఫిబ్రవరి 17: ప్రజలకు ఉపకరించే సంపదే నిజమైన సంపదనీ, ఇందువల్ల భవిష్యత్తులో అనేక సత్ఫలితాలు కలుగుతాయనీ నిజామాబాదు కళాశాలను ప్రారంభిస్తూ ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ త్రివేదీఅన్నారు. ఇందుకు శ్రీ ఫూలాచంద్ గిరిరాజ్ మల్‌ను తార్కాణంగా పేర్కొన్నారు. ఏది ఏమైనా విద్యా సంస్థలకు ప్రజలు తోడ్పడి, నిలబెట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

గవర్నరు దీపం వెలిగించి, కళాశాలకు ప్రారంభోత్సవం చేశారు.

శ్రీ త్రివేదీ ఇక్కడకు రాగానే ఇందూర్ సహకార విద్యా సంస్థఅధ్యక్షుడు శ్రీ జి. రాజేశ్వరరెడ్డి స్వాగతం ఇచ్చారు. ఈ కళాశాల నిర్వహణ సభ్యులను గవర్నరుకు ఎరుకపరిచారు. అనంతరం మంత్రాలు పఠిస్తూండగా శ్రీ త్రివేదీ దీపాన్ని వెలిగించారు. గవర్నరు నురుటి కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ పి. యల్. యన్. శర్మ తిలకం పెట్టారు. విద్యాసంస్థ అధ్యక్షుడు, కాలేజి యూనియన్ ఉపాధ్యక్షుడు గవర్నరుకు పూలదండలు వేశారు.

ఇందూర్ విద్యాసంస్థ అధ్యక్షుడు గవర్నరుకు స్వాగతపత్రం సమర్పించారు.

కోటప్పకొండ యాత్రికులకు హెచ్చరిక

గుంటూరు, ఫిబ్రవరి 19: ఈనెల కోటప్పకొండలో మహాశివరాత్రి ఉత్సవాలు దర్శించగోరే యాత్రికులను హెచ్చరిస్తూ గుంటూరు జిల్లా ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జె. వీరాస్వామి ఇలా ప్రకటిస్తున్నారు.

ఈ ఏడాది జిల్లాలో అంటాటా కలరా మకూచి వ్యాపించిఉన్నవి. కోటప్పకొండలో మహాశివరాత్రి ఉత్సవాలకు వెళ్లే యాత్రికులు అందరు సాధ్యమైనంత ముందుగా కలరా ఇంజక్షన్లు టీకాలు వేయించుకుని జాగ్రత్తపడ వలసి ఉన్నదని హెచ్చరిస్తున్నాము. ఆరోగ్యశాఖాధికారులు ఉచితంగా ఇందుకు తగు వైద్య సహాయం చేయగలరు."

భారత దేశానికి విమాన విధ్వంసక నౌక

లండన్, ఫిబ్ర 19: భారతనౌకాదళానికి ప్రభుత్వం తీసుకుంటున్న "బ్రహ్మపుత్ర" అనే విమానవిధ్వంసక నౌకకు ఇక్కడి భారత హైకమీషనరు శ్రీమతి విజయలక్ష్మి మార్చి 15 వ తేదీన జలప్రవేశమహోత్సవం జరుపుతారు.

భారత నౌకాదళానికి ఇటువంటి నౌక ఇదే మొదటిది.

గ్వాటిమాలావద్ద పగిలిన అగ్నిపర్వతం

గ్వాటిమేలా, గ్వాటిమేలా నగరానికి 30 మైళ్ళ పశ్చిమంగా వున్న ఫ్యూగో అనే అగ్నిపర్వతం పగిలింది.

మద్రాసులో వేరుశనగ ధరలు

మద్రాసు, ఫిబ్రవరి 19: దక్షిణార్కాడు కేంద్రాలకు శీతకాలం వెరుశనగ సంట సరుకురాక చాలా తగ్గిపోయింది. ఆ ప్రాంతాలకు యీ వారంలో 506 టన్నుల సరుకు దుర్తాపేట అందినది. స్థానిక మార్కెటులో వేరుశనగలో కొద్ది బేరాలు జరిగాయి. అయినా ధరలు మాత్రం బాగుగా 1 కి పెద్దరకం వేరుశనగ గింజలు రూ 155/156. చిన్నవి రూ 157/158 ప్రాంతంలో నిలుకడగా ఉండినవి. వారం ప్రారంభంలో మేలిసరుకు కదిరి రకం రూ 160 ఉండి తరువాతి రూ 157/156 వరకు తగ్గింది. కడప ప్రాంతం సరుకు మద్రాసులో రూ 160-8-0 లకు కొంత వేరం జరిగింది. పాటుతీయని సరుకు 30000 బస్తాల వరకు దాదాపు 800 టన్నులు ఆదానికి వచ్చాయి. వాటి వల రూ 159 ప్రాంతాన నిలుకడగా ఉండినది. కర్నూలు, నంద్యాల కేంద్రాలకు సరుకు రాక యీ వారంలో తగ్గింది. నంద్యాలలో వెల కూడా బాగుగ 1 కి రూ 160 తోను కర్నూలులో రు 167 తోను మందంగా ఉండినవి. మైసూరు పేవనగిరిలో ధరలు హండ్రెడ్ నెయిట్ 1 కి రూ 33/6 నుంచి రూ 33/12 వరకు నిలుకడగా ఉంది.

నూనెధరలు

నూనె ధరలు వారం పూర్వార్థంలో మందగించి తరువాత కొద్దిగా కోలుకొని వారాంతంలో కొంత మందంగానే ముగిసింది. ఐరోపా మార్కెట్లలో అర్జంటీనా, అమెరికా దేశాలనుంచి వేరుశనగ పోటీవల్ల వేరుశనగనూనె ధర మెట్రిక్ టన్ను 1 కి 410 డాలర్లనుంచి 380 డాలర్లకు (ఫిబ్రవరి 1 మార్చి వాయిదా సరుకు) తగ్గింది.

ఈవారం రవ్వల మద్రాసు, బొంబాయి మార్కెట్లలో ధరలు కొంతవరకు మందగించాయి. రెడీ-ఫిబ్రవరి సరుకు రూ 321 తో ప్రారంభమై రూ 319 లకు ముగిసింది. కలకత్తా వర్తకులు, ఒకరిద్దరు వనస్పతి పరిశ్రమదార్లు రెడీనూనె ఫిబ్రవరి సరుకులో కొంత చురుకుగా బేరాలు జరిపారు. దాదాపు వెయ్యిటన్నుల నూనె వ్యాపారమైనది. వాయిదా సరుకు వ్యాపారం అంతగా జరుగలేదు.

తోళ్ల ఉత్పత్తి తగ్గుదల

తోళ్ల ఉత్పత్తి సరఫరా తిన్నముఖంగా ఉన్నందువల్ల పరును చేసిన తోళ్లు మార్కెటుకు యీ వారంలో తక్కువగా వచ్చాయి. ఆవచ్చినసరుకు పూర్తిగా ఎగుమతి దార్లు పోను 1 కి బకణా ఎక్కువ ధరకు కొనేశారు. స్థానిక తోళ్లి మార్కెటు వ్యాపారం మొత్తంమీద నిలుకడగా సాగింది. పరును చేసిన ఆవుదూడ, గేదె దూడ చర్మాలు ముఖ్యంగా మేలి రకాలు బాగా గిరాకితో ఉన్నవి. పరును చేసిన గేదె చర్మాల వ్యాపారం బ్రిటను అమెరికాలనుంచి గిరాకి లేకపోవడంచేత మందంగా ఉన్నది.

ఫిప్టీన్ సరుకు ఉన్నత రకాలకు బ్రిటనునుంచి కొంత గిరాకి తగిలింది. ఫిప్టీన్, ఇన్‌ఫీరియర్ ఫిప్టీన్ అమ్మకాలు జరగడం కష్టమైనది. ప్రైమ్ 5/5½ పౌనులు 8/8½ పౌనులు సరుకును 48 పెన్నీలు 42/43 పెన్నీల వెలలకు లండన్‌నుంచి గిరాకి ఉంటూ వచ్చింది. 10/12 పౌనుల బరువు రకరకాలకి 40/41 పెన్నీల ధర ఉండిన నూనేరాలు జరుగలేదు. పరునుచేసిన ఆవుదూడ గేదె దూడల చర్మాల మేలి రకాలు వెనుకటి వెలలకు అమ్మకాలు జరిగాయి. పరునుచేసిన గేదె చర్మాలలో వ్యాపారం మందంగా ఉండినది.

మద్రాసు పట్టుశాలీ కులస్థుల సంఘం

మద్రాసు, ఫిబ్రవరి 19: పట్టుశాలీ కులస్థుల సంఘం సర్వసభ్య సమావేశం శ్రీ పి. గోవిందచెట్టి అధ్యక్షతను జార్జిటవును మంగమ్మవీధి శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో యిటీవల జరిగిన పుడు యీక్రింది తీర్మానం గావింపబడింది.

పట్టుశాలీ కులానికి చెందిన దాతలు దేవర్చరచిన జార్జిటవు నుష్ణుగ్గరాయన్ విధి నెం 102 లో నాంచారమ్మ ధర్మసత్రము, తిరువతియారు దక్షిణ మాడవీధిలో పట్టుశాలీయ మఠముల నిర్వహణను ప్రస్తుతం శ్రీ కే. లింగస్వామిచెట్టి చూచుకొంటున్నారు. మద్రాసు ప్రభుత్వంవారు హోర్టుసెంటు జార్జిగెజిటులో గత జనవరి 15 తేదీని గావించిన ప్రకటన పురస్కరించుకుని యీ క్రింది వారిని అందుకుతగిన చర్యలు తీసుకునేందుకు ఏకగ్రీవంగా ఎన్నుకోడమైనది. (1) శ్రీ పి. గోవిందుచెట్టి (2) శ్రీ పి. సుదర్శనంచెట్టి (3) శ్రీ టి. చెన్నాకేశవులుచెట్టి (4) శ్రీ హెచ్. వి. పి. నానియ్యచెట్టి.

త్యాగబ్రహ్మ భక్తజన సంఘం

మద్రాసు, ఫిబ్రవరి 20: శ్రీ త్యాగబ్రహ్మ భక్తజన సభ యాజమాన్యమున యీ నెల 27 తే మహాశివరాత్రి నాడు సా 5-30 గం పూజ 6 గం "శివ అనుభవం" గురించి శ్రీ టి. యస్. కృష్ణస్వామి అయ్యర్ ఉపన్యాసం నెం 4 ఏ కొంబరేశ్వరరు అగ్రహారంలో జరుగుతుంది.

క్రీడారంగం

నాలుగవ క్రికెట్ టెస్టు దక్షిణాఫ్రికా గెలుపు

జోహానెస్‌బర్గ్, ఫిబ్రవరి 20: ఇక్కడ జరిగిన నాలుగవ క్రికెట్ టెస్టులో దక్షిణాఫ్రికా 17 పరుగుల తేడాతో ఇంగ్లండును ఓడించినది.

టెస్టులో 7 లు పొందడానికి 232 పరుగులు చేయవలసి ఉన్న ఇంగ్లండు జట్టు రెండవ ఇన్నింగ్సులో 214 పరుగులకు అవుటు అయ్యారు. దక్షిణాఫ్రికా విజయానికి జాలర్ టెస్టీల్ చాలవారు కారణమైనారు. టెస్టీల్ ఇంగ్లండు రెండవ ఇన్నింగ్సులో 113 పరుగులకు 9 వికెట్లు తీసుకొన్నాడు. కొస్టన్ గొడ్డార్డ్ 54 పరుగులకు 1 వికెట్ తీసుకొన్నాడు.

స్కోరు వివరాలు

దక్షిణాఫ్రికా: 340, 142. ఇంగ్లండు 251, 214.

డేవిస్ కప్ టెన్నిస్

కలకత్తా, ఫిబ్రవరి 29: మద్రాసులో జరుగనున్న డేవిస్ కప్ టెన్నిస్ టూర్నమెంటు ఆసియా ప్రాంతం మొదటి రౌండు పోటీలో భారతదేశం తిరుపునపాల్గొన నేజట్టుకునరేష్‌కుమార్ నాయకత్వం వహిస్తారు. మలయా, భారతదేశాలకు జరిగే ఈపోటీ మార్చి 1, 2, 3 తేదీలలో మద్రాసులో జరుగుతుంది. డేవిస్‌కప్ పోటీలు భారతదేశంలో జరగడం ఇదే మొదటి పర్యాయం.

భారతజట్టులో నరేష్‌కుమార్, ఆర్. కృష్ణన్, ఎ. కె. ఉదయకుమార్ ఉంటారు.

మొదటి కేరళ హాకీ టూర్నమెంటు

ఎర్నాకులం, ఫిబ్రవరి 20: కేరళ రాష్ట్ర ప్రథమ చాంపియన్‌షిప్ టూర్నమెంటు ఫైనల్‌లో ఎర్నాకులం స్పోర్టింగ్ క్లబ్ (ఎర్నాకులం) ఈ రోజు సయింట్ పైట్రిక్స్ ఎథిలిటిక్ క్లబ్ (టెలిచేరి) నిడిడించినది. ఎర్నాకులం జట్టు ఒక్క గోలు చేశారు.

కేరళహాకీ సంఘాధ్యక్షుడు శ్రీ జోసెఫ్ ఛాకోలా బహుమతులు పంచిపెట్టారు.

బాల్ బాడ్మింటన్ టూర్నమెంటు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

భీమవరం, ఫిబ్రవరి 19: ఇక్కడ జరిగిన బాబా బాల్ బాడ్మింటన్ టూర్నమెంటు డబుల్స్ ఫైనల్‌లో కె. జనార్దనరావు, బి. నరసింహారావులు బి. ధర్మారావు, ఎస్. సత్యనారాయణమూర్తిని ఓడించారు. శ్రీ తిటవర్తి విశ్వేశ్వరరావు బహుమతులు పంచిపెట్టారు. బహుమతుల ప్రదాన సందర్భంలో జరిగినసభకు శ్రీ టి. వి. సుబ్బారావు సుబ్బారావు అధ్యక్షత వహించారు. డి. సత్యనారాయణ రాజుకు స్పెషల్ కప్పు బహూకరించడమైనది.

నరసాపురం కళాశాల వార్షిక క్రీడలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

నరసాపురం, ఫిబ్రవరి 18: నరసాపురం కళాశాల వార్షిక వ్యాయామ క్రీడల పోటీలలో కె. జాక్సన్, పి. సూర్యనారాయణమూర్తి చెరొక 14 పాయింట్లు సంపాదించి సమానం చేతి ఉభయులకు ఛాంపియన్ షిప్ పతకం బహూకరించడమైనది. డి. తిమ్మయ్య 13 పాయింట్లతో ద్వితీయ స్థానం అలంకరించాడు.

పోటీల ఫలితాలు ఈ క్రింది విధంగా ఉన్నవి:

100 మీటర్లు: 1 కె. జాక్సన్, 2 ఎస్. డి. ప్రసాద్.

400 మీటర్లు: 1 పి. సూర్యనారాయణమూర్తి, 2 ఎల్. డి. ప్రసాద్.

800 మీటర్లు: 1 పి. సూర్యనారాయణమూర్తి, 2 ఎల్. డి. ప్రసాద్.

ఒకమైలు:

ఒక్క స్థానంతూడా పోగొట్టుకోము

బ్రహ్మానందరెడ్డి విశ్వాసం

మాచెర్లు, ఫిబ్రవరి 17: కాంగ్రెసుకు వాతావరణం చాలా అనుకూలంగా వుందని, యీసారి ఎన్నికలలో ఆంధ్రలో ఒక్క స్థానంతూడా కాంగ్రెసు పోగొట్టుకోదని మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి మన్న కాంగ్రెసు కార్యకర్తల సభలో చెప్పారు.

శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు మాట్లాడుతూ కార్యకర్తలు పనిలోయిన్ని ఎక్కువ వోట్లు సాధించాలని చెప్పారు. గ్రామాలనాశ్రయించుకోవాలన్నారు.

ఆవేశాలుతగ్గి, ఇప్పుడు వాతావరణం చాలా అనుకూలంగా వుందని, నర్సాపురం నియోజకవర్గంలో 20వేల మెజారిటీరాగలదని భావిస్తున్నామని తెలిపారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ కమ్యూనిస్టులు శ్రీ నెహ్రూను పడగొట్టడానికే యీ సారి క్రొత్తవ్యూహం పన్నుతున్నారని చెప్పారు. స్వతంత్రులకు వేసే వోట్లు పూర్తిగా వ్యర్థమన్నారు. కాంగ్రెసు విజయంద్వారా శ్రీ నెహ్రూను బలపరచాలని కోరారు.

శ్రీ గుడిమెట్ల గంగరాజు వందన మర్పించారు.

ప్రకటన

తూర్పు గోదావరి జిల్లాలో రాజమండ్రి, అమలాపురం, ద్రాక్షారామ మొ॥ పట్టణములలో బ్రాంచిలు యిచ్చి పనుము. ధరావతు కట్టువారు వ్రాయవలెను.

వివరములకు:

చన్నాప్రగడ ఆయుర్వేదిక్ ఫార్మసీ రామచంద్రపురం

Preferred choice of the people

నికొ వైర్స్ మజీయు కేబిల్స్

సాలిడ్ లేక స్ట్రాండెడ్ లేర్ రాగి కండక్టర్లు (ఎ. సి. ఎస్. ఆర్. & యు), ఎనామిల్ వైర్స్, ఎన్నీల్లు కాపర్ టైండింగ్ & ఫ్యూజ్ వైర్స్, ఆర్. ఇన్స్లేటెడ్ కేబిల్స్ ఫ్లెక్సిబుల్స్, టి. ఆర్. ఎస్. లెడ్ కోటెడ్ కేబుల్స్ నికొ తయారుచేయుగుణ

INDIA'S OWN INDIA'S BEST

నేషనల్ ఇన్స్లేటెడ్ కేబిల్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్. స్టీవన్‌హౌస్, దర్బారుసీ స్క్వేర్, కలకత్తా-1.

ప్రతిపక్షాలను గెలిపించి ప్రజాస్వామ్యం కాపాడాలి

వోటర్లకు జైప్రకాశ్ విజ్ఞప్తి: గ్రామరాజ్యలక్ష్య విశదీకరణ

నాగపూర్, ఫిబ్రవరి 20: ప్రతిపక్షాల అభ్యర్థులకు వోట్లువేసి, కాంగ్రెస్ పరిపూర్ణాధికార బలాన్ని తగ్గించి, ప్రజాస్వామ్యానికి మున్ముందు ముప్పు సంభవించకుండా కాపాడవలసి వున్నదని ప్రజాసోషలిస్టు నాయకుడు శ్రీ జైప్రకాశ్ నారాయణ పత్రికా ప్రకటనద్వారా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

శ్రీ జైప్రకాశ్ తమ ప్రకటనలో గ్రామరాజ్యలక్ష్యాన్ని విశదీకరించారు.

ఈ నాడు ఎన్నికలలో అన్నిటికంటె ప్రధానసమస్య కాంగ్రెసు చలాయిస్తున్న సర్వాధికారమే అని శ్రీ జైప్రకాశ్ అన్నారు. ఏపక్షానికి ఇంత అధికారం మంచిది కాదన్నారు. ఇంక దీనిని భగ్నపరిస్తే కాని, త్వరలో మనదేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదానికిలోను కాగలదు.

ప్రజా సోషలిస్టు పక్షాన కాకుండా స్వప్రయోజనంగా వోటర్లకు విజ్ఞప్తిచేస్తున్నాను. అంటూ శ్రీ జైప్రకాశ్ వోటర్లు విచక్షణతో వోటింగు శక్తిని వినియోగించాలని విజ్ఞప్తిచేశారు. వోటు వేసే అభ్యర్థుల జయాపజయాలు నిర్ణయిస్తున్నట్లు వోటర్లు భావించకూడదు. తమ బాగోగులను, దేశం బాగోగులను నిర్ణయిస్తున్నట్లు గ్రహించాలి.

వోటు ఇవ్వడానికి అభ్యర్థులను నిర్ణయించడంలో అభ్యర్థుల కులవర్గాలను మాత్రం మరిచి మరీ నిర్ణయించడం ఈ నాడు చాలా అవసరం. ఈకులవర్గ విభేదాలు దురదృష్టవశాత్తు అన్ని పార్టీలలోనూ తలెత్తినవని శ్రీ జైప్రకాశ్ అన్నారు. ప్రతిపార్టీ కులవర్గ విభేదాలను తెగనాడుతూనే, చేతలలోమాత్రం ఆ తత్వానికే తిలాగ్గుతున్నాయి. భారతదేశం అభివృద్ధికి, అన్యాయాలూ తారతమ్యాల నిర్మూలానికి ఈ కులతత్వమే అడ్డుగోడగా నిలుస్తున్నది. దేశంలో దారిద్ర్యానికి, సామాజిక అన్యాయాలకు ఈ తత్వమే మూలం.

ఆ తరువాత అభ్యర్థులశీలం, వివిధ సమస్యలపై వారి అభిప్రాయాలు, ఇదివరలో వారిసేవ వినినిబట్టి వోటర్లు నిర్ణయించుకోవాలి.

ఏ నియోజకవర్గంలోనైనా చిత్తశుద్ధికల అభ్యర్థులు ఒక్కరూ లేకపోతే, వోటర్లు ఎవరికీ వోటుచెయ్యకుండా మానివెయ్యాలని శ్రీ జైప్రకాశ్ అన్నారు.

ఇదివరలో ఏ అభ్యర్థులు భూశిస్తుసంస్కరణలపట్ల ఏ వైఖరి అవలంబించారో, భూదానోద్యమంపట్ల వారెలా వ్యవహరించారో, ఆస్తి యాజమాన్యం గురించి వారి అభిప్రాయాలేమిటో తెలుసుకుని మరీ వోట్లు వెయ్యాలి. వోట్లను ధనానికిగాని మరొక లబ్ధికిగాని విక్రయించడం, ఆత్మను విక్రయించడమే.

ఒక అభ్యర్థికి వోటుచెయ్యకపోతే ఒక పక్షం అధికారంలోకి రాదేమో అనిభయపడి, ఆ అభ్యర్థిఅంటేఇష్టంలేకపోయినా, ఇష్టానికి విరుద్ధంగా వోటు చెయ్యకూడదు.

కాంగ్రెస్‌కు వోట్లు వెయ్యకపోతే పరిపాలనలో స్థైర్యం ఉండదనీ, దేశైక్యత భిన్నమై పోతుందని చేస్తున్న ప్రచారాలను నమ్మకూడదు. దేశైక్యతి జాతీయావసరాలూ ఒక్క పక్షానికే సొత్తుకావు. ప్రభుత్వానికి పక్షానికి రాజకీయ ప్రతిరోధంఅనేది జాతీయైక్యతకు విరుద్ధం అనడం, పార్టీస్వార్థం కోసం ప్రజలకుకల దేశాభిమానాన్ని వినియోగపరుచుకోడమే.

భూమిఆస్తులపై పరిమితి ఉండకూడదనీ, సంస్కరణలు మంచివికావనీ ప్రతిఘటించిన అభ్యర్థులు ఏ పార్టీకి చెందినవారినైనాసరే ఓడించాలి.

భూదానోద్యమం క్రమక్రమాభివృద్ధి చెందుతున్నది. 1957 ఆఖరుకు భూమిలేని కర్షకుడుండకూడదు. అదే భూదానోద్యమ కర్తల లక్ష్యం అని శ్రీ జైప్రకాశ్ అన్నారు. గ్రామదానం తరువాత ప్రతిగ్రామం ఆహారవస్త్రాదికాలలో స్వయంసమృద్ధి సాధించడానికి గ్రామసభలు నిర్మించాలి. గ్రామంలో ఆస్తి ఏ కొందరికో కాకుండా గ్రామస్తులందరికీ సమపీగా చెందాలి. ఈ రెండంశాల ప్రాతిపదికపైనా గాంధీజీ కలలు కన్న గ్రామ రాజ్యం నిర్మించాలి. అదే ప్రజల ప్రజాస్వామ్యానికి పునాది, అని శ్రీ జైప్రకాశ్ అన్నారు.

రాష్ట్రంలో ఎన్నికల సమాచారం

సచివాలయంలో ఏర్పాటు

హైదరాబాదు, ఫిబ్రవరి 19: పోలింగు ఏర్పాట్లూ, పోలింగు కేంద్రాల ఏర్పాట్లూ, వోట్ల లెక్కింపు వంటి వ్యవహారాలకు సంబంధించిన సమాచారాన్ని ప్రజలకూ, రాజకీయ పార్టీలకూ అవసరమైనప్పుడు త్వరగా తెలియచేసేందుకు సచివాలయంలో (కంట్రోల్ రూమ్) ఒక కార్యాలయాన్ని ఏర్పాటు చేయవలసిందిగా ప్రభుత్వం ఉత్తరువు చేసింది. ఈ కార్యాలయం టెలిఫోన్ నంబరు 2712. ఇది ఈ నెల 20 నుంచి పని ప్రారంభిస్తుంది. రాజకీయ పార్టీలూ, తదితరులు తమకు కావలసిన సమాచారాన్ని ఈ కార్యాలయంనుంచి తెలుసుకోవచ్చు.

ఎన్నికల నిర్వహణ వ్యవహారం సందర్భంలో వివరాలు తెలియచేయవలసిందిగా ప్రభుత్వానికి రోజూ అనేక విజ్ఞప్తులు వస్తున్నందున ఈ కార్యాలయాన్ని ఏర్పాటుచేస్తున్నామని వివరిస్తూ ప్రభుత్వం ఒక ప్రకటనచేసింది.

ప్రజాపరిషత్తు ఎన్నికల పథకం

జమ్ము, ఫిబ్రవరి 19: జమ్ము కాశ్మీర్ ప్రజాపరిషత్తు ఎన్నికల్లో గలిస్తే, భారత ఎన్నికల చట్టాన్ని కాశ్మీరులో కూడా అమలుజరపగలనని వాగ్దానం ఇచ్చింది. పరిపాలనా యంత్రాంగాన్ని మరమ్మతుచేసి, పరిపాలకుల జోక్యానికి వీలులేనివిధంగా ఉద్యోగ నియామక మండలిని నియమస్తారనీ, చాలవరకు పరిపాలనాధికారాన్ని పంచాయతీలు, సహకార సంఘాలు, స్థానికసంస్థలకు అప్పగించగలరనీ వాగ్దానమిస్తున్నది.

రాష్ట్రఉద్యోగుల జీతాలను కేంద్ర ప్రభుత్వోద్యోగస్థాయికి పెంచుతారట. పరిశ్రమలు వృద్ధిపరిచి, ధ్యానఘర్ వద్ద జలవిద్యుత్కేంద్రం నిర్మిస్తారనికూడా వాగ్దానం ఇస్తున్నది.

ఓట్లకోసం సింహం ప్రచారం

అంబాలా, ఫిబ్రవరి 20: పంజాబు శాసనసభ ఎన్నికలకు పోటీచేస్తున్న ఒక స్వతంత్ర అభ్యర్థికి "సింహం" ఒకటి ఓట్లుకోసం ప్రచారంచేసి పెడుతోంది. శ్రీ సుజ్జార్ సింగ్ అనే ఈ అభ్యర్థికి ఎన్నికల కమిషన్‌వారు సింహం గుర్తును ఇచ్చారు. అప్పుడు ఈయన ఒక సర్కస్ కంపెనీదగ్గర సింహాన్ని ఒకదాన్ని అద్దెకు తీసుకొని, దాన్ని బోనులో పెట్టి, ప్రచారానికి పోయినప్పుడల్లా, ఆ బోనునుగూడా వెంట తీసుకుపోతున్నాడు.

ప్రవాహానికి ఎదురు ఈదే స్వతంత్రులు

బోధన్, ఫిబ్రవరి 15: ప్రవాహానికి ఎదురీదే స్వతంత్రులు దేశంలో కాంగ్రెసు ప్రవాహిస్తున్న విజయభేరిని గమనించి తప్పుకోవడం మంచిదని శ్రీ యర్రమల్లి నరసింహారావు మతంగల్ గ్రామంలో జరిగిన ఎన్నికల ప్రచారసభలో సలహా ఇచ్చారు. తెలంగాణాలో ముగ్గురు కాంగ్రెసు వారులు వోటీ లేకుండా ఎన్నిక కావడం శుభసూచకమన్నారు. నెహ్రూదేశం బుర్రకథ చెప్పారు.

నెహ్రూను బలహీన పరచే కమ్యూనిస్టులం

బ్రహ్మానందరెడ్డి హెచ్చరిక

నిడదవోలు, ఫిబ్రవరి 17: గూటాల గ్రామంలో మన్న జరిగిన బహిరంగ సభలో మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రసంగిస్తూ కమ్యూనిస్టులు శ్రీ నెహ్రూను బలహీన పరచేందుకే పన్నాగాలు పన్నుతున్నారని, ప్రజలు ఇది జాగ్రత్తగా గమనించాలని హెచ్చరించారు.

కొవ్వూరు తాలూకాలోని విజ్జేశ్వరం, మద్దూరు, వాడపల్లి, తోగుమ్మి, పెదులూరు, గ్రామాలలో విద్యుద్దీపాలకు ప్రారంభం చేశారు. తిరువాతి తాళ్లపూడి, పోలవరం, గ్రామాలలో సభలలో వుపన్యసించారు.

గూటాల సభకు శ్రీ అల్లూరి బాపిరాజు అధ్యక్షత వహించారు. మంత్రి ప్రసంగిస్తూ శ్రీ జయప్రకాశ్ వంటి నాయకులు ప్రతిపక్ష ఆవశ్యకత గురించి మాట్లాడితే అర్థమున్నది గాని ప్రజాస్వామ్యంలో నమ్మకంలేని కమ్యూనిస్టులు మాట్లాడటంలో అర్థం లేదన్నారు. శ్రీ నెహ్రూను బలహీన పరచేందుకే కమ్యూనిస్టులు చూస్తున్నారని చెప్పారు. కాంగ్రెసును గెలిపించి శ్రీ నెహ్రూ నాయకత్వానికి బలం చేకూర్చ వలసిందిగా కోరారు. కుల తత్వాలు రెచ్చగొట్టి వోట్లు తెచ్చుకునే దుస్థితికి కమ్యూనిస్టులు దిగజారారని విమర్శించారు.

శ్రీ టి. వి. రాఘులు శ్రీమతి మోతే వేదకుమారి ప్రసంగించారు.

పైడిమెట్ల గ్రామంలో రహదారికి మంత్రి ప్రారంభం చేశారు

గోపాలపురంలో స్వాగతం

మంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డికి గోపాలపురం గ్రామస్థులు గొప్ప స్వాగతం ఇచ్చారు. సభకు శ్రీ టి. వి. రాఘులు అధ్యక్షత వహించారు. శ్రీ బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ తమను దూషించినా సహించగలంగాని నెహ్రూను కమ్యూనిస్టులు దూషిస్తే మాత్రం భరించలేమన్నారు. తిండికి లేక బాధపడే రోజులలో ధాన్యపు కుప్పలను తగులబెట్టించిన కమ్యూనిస్టులను ఎవరూ మరచిపోలేరన్నారు. అధ్యక్షుడు మాట్లాడుతూ ఒక స్త్రీపై కమ్యూనిస్టులు పోటీ పెట్టడం నీచమన్నారు. తరువాత శ్రీమతి వేదకుమారి వుపన్యసించారు.

జంగారెడ్డి గూడెంలో

బ్లాక్ అభివృద్ధిశాఖ అధ్వర్యాన జంగారెడ్డి గూడెంలో సాగుతున్న కార్యకలాపాలను బాలానందం గ్రంథాలయాన్ని మంత్రి చూశారు. సభకు శ్రీ పుసులూరి కోదండరామయ్య అధ్యక్షత వహించారు. పంచాయతీ స్వాగత పత్రం సమర్పించారు.

మంత్రి సమాధానమిస్తూ ప్రథమ ప్రణాళిక ద్వారా అన్నవస్త్రాలోపం తీరిందన్నారు. ద్వితీయ ప్రణాళిక లక్ష్యాలు వివరించారు. విదేశీల కమ్యూనిస్టు నాయకులు సైతం మన కృషిని ప్రశంసిస్తున్నా దేశీయ కమ్యూనిస్టులు మాత్రం చూడలేకపోతున్నారని విమర్శించారు. కమ్యూనిస్టుల దుష్ప్రచారానికి మోసపోవలదని కోరారు.

శ్రీ రాఘులు శ్రీమతి వేదకుమారి మాట్లాడారు. తరువాత లక్కవరంలో సభలో మంత్రి ప్రసంగించారు.

దీనితో శ్రీ బ్రహ్మానందరెడ్డి తమ పశ్చిమ గోదావరిజిల్లా పర్యటన ముగించారు.

కోలారుజిల్లాలో 500 కాంగ్రెసువారి రాజీనామా

రాబర్ట్‌సన్‌పేట, (కోలారుజిల్లా), ఫిబ్రవరి 19: శ్రీ ఎం. సి. పెరుమాళ్లు అనే ఆయన అ॥ భా॥ కాంగ్రెస్ సంఘం సభ్యత్వానికి, కాంగ్రెసు సభ్యత్వానికి రాజీనామా ఇయ్యగా, ఆయనతోపాటు మరో 500 మంది గూడా కాంగ్రెస్ సభ్యత్వాలకు రాజీనామా ఇచ్చారు.

ఢేబర్ సభలో అల్లరి

మూకపై లాఠీ ప్రయోగం

అహమ్మదాబాదు, ఫిబ్రవరి 20: నడియాడ్‌లో శ్రీ ఢేబర్ సభలో అల్లరి చేసినందుకు, రాళ్లు రువ్వినందుకు మహాగుజరాత్ మూకవిధ్వంసపోలీసులు లాఠీ ప్రయోగం చేశారు.

రాజోలు తాలూకాలో ఈసారి కాంగ్రెసు గెలుపు

రాజోలు, ఫిబ్రవరి 17: రాజోలు తాలూకా కాంగ్రెసుకార్యకర్తల, అభిమానుల సమావేశం ఈరోజున శ్రీ వీరభానుపురమందిర సమాజ మందిరంలో శ్రీ రుద్రరాజు రామలింగరాజు అధ్యక్షతను జరిగినది.

లోగడ జరిగిన రెండుదఫాల ఎన్నికలలోనూ ఈ తాలూకానుంచి కమ్యూనిస్టు అభ్యర్థులే ఎన్నికకావటంవల్ల, ఈ తాలూకాకు కమ్యూనిస్టుతాలూకా అనేపేరు లభ్యమైనదనీ, ఈ చెడ్డపేరును తొలగించి, కాంగ్రెసు పటమునుంచి తీసివేయబడిన ఈ తాలూకా పటమును తిరిగి కాంగ్రెస్ పటములో చేర్పించుకొనవలసిన ఆవశ్యకతి ప్రతి కార్యకర్తపైన ఉన్నదనీ, శ్రీయుతులు రామలింగరాజు, నారాయణరావు, చిన్నబ్బాయి ఉండ్రు సుబ్బారావు, పెద్దేట్టి సూర్యనారాయణ ప్రభృతులు విజ్ఞప్తి చేశారు.

శ్రీయుతులు రామలింగరాజు, నారాయణరావు, అల్లూరివరహాలబాబు, కృష్ణంరాజు, కోహరి సింగరాజు, మంగిన సత్యం, పైశాల గణేశ్వరరావు, బిక్కిన గోపాలకృష్ణ, బోగ్గ విశ్వనాథం, పైడి పర్తి దాసులతో ఈ తాలూకా ఫ్రంట్ సంఘాలు ఏర్పాటు చేశారు. శ్రీ మండెల విశ్వనాథం గారిని వ్యవహర్తగా నియమించారు. (స్వ. వి.)

రఘురామయ్య సేవకు గుంటూరు ప్రజలకృతజ్ఞత

ఈ ఎన్నికల్లో అఖండ విజయం చేకూర్చాలని వివిధవర్గాల దీక్ష

గుంటూరు, ఫిబ్రవరి 20: ఎన్నికలు సమీపించే కొలది గుంటూరు పట్టణంలోను, గ్రామాలలోను ఉన్న ప్రజలలో ఉత్సాహం అధికం అవుతున్నది. కాంగ్రెసు అభ్యర్థి శ్రీ కొత్తి రఘురామయ్యను ఈనియోజకవర్గంలో అత్యధిక సంఖ్యాకులు బలపరచుతున్నారేనేది నిర్వివాదాంశం. శ్రీ రఘురామయ్య పార్లమెంటు సభ్యుడుగా ఈ జిల్లా ప్రజలకు ఘనమైన సేవచేసి ఉండడం దీనికి కారణం.

ఈ నియోజక వర్గంలో గుంటూరు ఒక్కటే పట్టణం. తతిమ్మా అన్నీ గ్రామాలు అని చెప్పవచ్చు. గుంటూరు పట్టణంలో విద్యావంతులు అయిన వారేకాదు, తతిమ్మా అన్ని వర్గాల వారు కూడా శ్రీ రఘురామయ్యనే బలపరచుతున్నారు. మత విచక్షణ లేకుండా క్రైస్తవులు, మహమ్మదీయులు హృదయపూర్వకంగా ఆయన అభ్యర్థిత్వాన్ని బలపరచుతున్నారు. ఇదికాక శ్రీ నడింపల్లి వెంకట లక్ష్మీనరసింహారావు కూడా ఆయన అభ్యర్థిత్వం బలపరచుతూ ప్రకటనలు చేశారు. దానితో శ్రీ రఘురామయ్య ఎన్నిక తథ్యం అనే అభిప్రాయం ప్రజల మనసులలో నాటుకొని పోయినది.

ఈ పరిస్థితి దృష్ట్యా ప్రతిపక్షం బలం నానాటికి సన్నగిల్లుతున్నది. కమ్యూనిస్టులతో ఒప్పందంతో స్వతంత్ర అభ్యర్థి ఎంత ప్రయత్నం చేసినా ప్రతిపక్షం పరిస్థితి నిరాశాజనకంగానే ఉన్నది. స్వతంత్ర అభ్యర్థి ఈ నాటివరకు గుంటూరులో చెప్పుకోనదగిన బహిరంగసభ ఏమీ ఏర్పాటు చేయలేదు.

ఈ నియోజక వర్గంలో గుంటూరు (2) మంగళగిరి, పెదకూరపాడు, పెద్దకాకాని, ఫిరంగిపురం, సత్తెనపల్లి శాసనసభా నియోజక వర్గాలు ఉన్నవి. 1955 ఎన్నికలలో వాటిలో ఆరు స్థానాలు కాంగ్రెసు గెలుపొందినది. సత్తెనపల్లిలో మాత్రం స్వతంత్ర అభ్యర్థి గెలుపొందాడు. ఆ నియోజక వర్గంలో కూడా శ్రీ రఘురామయ్యకు వ్యక్తిగతంగా ఉన్న పలుకుబడి, ప్రతిపక్షాల వారికి ఓట్లు ఇవ్వడం వల్ల ప్రయోజనం లేదని ప్రజలు తెలుసుకొనడం మూలంగా పరిస్థితి కాంగ్రెసు అభ్యర్థికి అనుకూలంగా ఉన్నది.

శ్రీ రఘురామయ్య గెలుపు తథ్యం అనే భావం పాదుకొనడంతో కాంగ్రెసు ఎన్నికల ప్రచారం మరింత ఉత్సాహంతో సాగుతున్నది.

ప్రతివక్షం వారికి ఎక్కడా చెప్పుకొనదగిన బలం ఏమీ లభించే అవకాశం గోచరించదు. క్రైస్తవులలో కొందరు లోగడ ఎన్నికలలో కమ్యూనిస్టులను బలపరిచారు. వారు కూడా ఆశాభంగం చెంది ఇప్పుడు కాంగ్రెసుకు అనుకూలంగా నూతననోత్సాహంతో పని చేస్తున్నారు.

శ్రీ రఘురామయ్య ఏడు శాసనసభా నియోజక వర్గాలలోను పర్యటన చాలవరకు ముగించారు. దాదాపు అన్ని గ్రామాలు దర్శించారు. అన్ని గ్రామాలలోను ప్రజలు ఉత్సాహంతో ముందుకు వచ్చి ఆయనకు స్వాగతం ఇచ్చి, బహిరంగ సభలు ఏర్పాటుచేసి ఆయన ప్రసంగాలు విన్నారు.

పర్యటనలో ఆయన వెంట శ్రీ వేమారెడ్డి, శ్రీ డి. వెంకటేశ్వర్లు, శ్రీ దరువూరి వీరయ్య, శ్రీ అత్తోల రామదాసు శ్రీ సి. హెచ్. శ్రీ రామరెడ్డి, ఉన్నారు.

ఇరుకుపాలెం గ్రామంలో జరిగిన బహిరంగ సభలో శ్రీ రఘురామయ్య ప్రసంగిస్తూ, దేశంలో కాంగ్రెసు సాధించిన అభివృద్ధి వివరించారు.

తరువాత రుద్రవరం గ్రామంలో జరిగిన సభలో శ్రీ రఘురామయ్య భారత ప్రభుత్వ విదేశాంగ విధానం వివరించారు.

"శ్రీ రఘురామయ్యకు ఓటు ఇవ్వడం కాంగ్రెసు బలం పెంపొందించడం" అని శ్రీ శ్రీ రామరెడ్డి చెప్పారు.

దామలపాడు, బొల్లవరం గ్రామాలలో కూడా శ్రీ రఘురామయ్య బహిరంగసభలలో ప్రసంగించారు. శ్రీ రఘురామయ్యకు కనీసం 15వేల ఓట్లు మెజారిటీ లభిస్తుందని ఆ గ్రామాలవారు ఆయనతో చెప్పారు.

సత్తెనపల్లిలో మరొక బహిరంగసభ జరిగినది. శ్రీ రఘురామయ్య ప్రసంగిస్తూ, కాంగ్రెసు చాలకాలంగా ప్రజలకు సేవచేస్తున్నదని, దేశ స్వాతంత్ర్యానికి పోరాడినదని చెప్పారు. స్వాతంత్ర్యం లభించిన తరువాత కూడా ఊరక ఉండక ప్రజల అభివృద్ధికి చాల ప్రణాళికలు తయారు చేసినదని ఆయన చెప్పారు. అన్ని గ్రామాలలోను విచ్చేసినందుకు శ్రీ రఘురామయ్యను కలుసుకుని ఆయనను బలపరచుతున్నామని హామీ ఇచ్చారు.

నేతాజీ నగర్‌లో ఎన్నికల ప్రచార సభ

చర్ల, ఫిబ్ర 17: నేతాజీ నగర్‌లో యీ నెల 18 రాత్రి చర్ల ప్రాంతీయ కాంగ్రెసు ఎన్నికలసంఘ అధ్వర్యాన ఎన్నికలసభ జరిగింది. శ్రీ సి. వి. కృష్ణారావు అధ్యక్షతన వహించారు. భద్రాచలం నియోజకవర్గ అభ్యర్థిని శ్రీమతి పిటిలవాణీ కాంగ్రెసు ఆశీర్వాదాలు ముప్పటించారు. శ్రీ యం. రామకృష్ణ కాంగ్రెసు అభ్యర్థిని, గెలిపించవలసిన ఆవశ్యకత వివరించారు. మన్యప్రాంత అభివృద్ధికి కాంగ్రెసు, అభ్యర్థి విజయావసరం ఎంతయినా కలదన్నారు. శ్రీ యం. రాము విచిత్ర వేషధారణచేసి సభికులను ఆనందపరచారు. శ్రీ యల్. గురుమూర్తి వందనము అర్పించారు.

తిరుపతి దేవస్థానం బోర్డు అధ్యక్షుడుగా ఎ. సి. సుబ్బారెడ్డి

ధర్మకర్త సంఘంలో ఏకగ్రీవంగా ఎన్నిక



(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

తిరుపతి, ఫిబ్రవరి 21: తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తల సంఘానికి శాసన సభ్యుడు శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి నిన్న ఏకగ్రీవంగా ఎన్నికైనారు. అధ్యక్షుని ఎన్నికకు ధర్మకర్తల సంఘం నిన్న జరిపిన ప్రత్యేక సమావేశానికి దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనరు శ్రీ ఆర్. వెంకటరెడ్డి అధ్యక్షత వహించారు.

శ్రీ బి. సోమయ్య 1955 డిశంబరులో మృతిచెందిన కారణంచేత అధ్యక్షుడు పదవిలో ఖాళీ ఏర్పడినది. లోగడ ఆంధ్ర శాసనసభ రద్దు కావడంచేత ధర్మకర్తల సంఘంలో ఏర్పడిన ఖాళీలు అన్నిటిని రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేసినది కనుక అధ్యక్షుని ఎన్నిక సాధ్యమైనది.

ఇప్పటి ధర్మకర్తల సంఘం ఈ ఏడాది జూన్ నెలవరకు అధికారంలో ఉంటుంది.

'అనాసిన్'

నొప్పిని జయించుటకు

నాలుగు మందుల కూడిక

1. క్వినైన్ సల్ఫేట్ 2. ఫినాసిటిన్
3. కఫిన్ 4. అసిటిల్ సాలిసిలిక్ ఏసిడ్

'అనాసిన్'—గొప్ప బాధనివారిణి—వైద్యానికంగా కూర్చుబడిన పొలుగుమందులను గలిగియున్నది, అని నరములమీద వ్యాపించుచుండు నొప్పులకు ఉపశమనకారకమగును. జలుబులు, జ్వరము, గుండెబాధ, కండ నొప్పులనుండి దూరగా, మరకీరమైన శీఘ్రవిముక్తిని గలిగించును. దాదాపు పాలకాళ 'అనాసిన్' కంటె అతివేగముగా పనిచేయునట్టి మందేదీ లేదు. నిండుటకు 'అనాసిన్' కంటె అతిసురక్షితమైనట్టి మందేదీ లేదు. క్షామకముండు కొనుచు 'అనాసిన్' వైద్యుని నిదర్శనమగు గుంటిది. అది గుండెలకు హానిగాని, కడుపు ఉబ్బరముగాని కలిగించదు. "అనాసిన్" పక్షవాది జబులతో బాధనివారణకు నిండుకనగా ప్రతివాడున్ను 'అనాసిన్' కు పాదేవలదు.

ఒక పాకెట్ ధర 2 ఆణాల మాత్రమే

నాలుగు మందుల సూత్రమైన 'అనాసిన్' వాడుడు

ANACIN

అందానికి ఆయుష్కర్త

మీరు కొనెవి అందం అదా కొ ఆప్టిక్స్ వస్త్రాలను మీరు కొన్నప్పుడు చీరెలు. ధోవతులు. చెక్‌లు. షర్టింగులు. చోళీలు. మున్నగునవి. కన్నుచెదిరే రంగులు ముచ్చటైన డిజైనులు సొగసైన నేత బిహన్సీ మాత్రమేగాక అదా కూడా

ది మద్రాసు స్టేట్ హాండ్‌లూమ్ వీవర్స్ కో ఆపరేటివ్ సొసైటీ, లిమిటెడ్.
34/1-A, పాంబియన్ రోడ్, మద్రాసు. 8

MS/MSH/19

మునుపు

"నాబట్టలు త్వరగా చిరుగుతూండేవి

ఇప్పుడు

నా బట్టలు పరిశుద్ధమైన వాష్‌వెల్ బార్ సబ్బువల్ల తెల్లగా ఉండి చాలకాలం ఉపయోగపడుతున్నాయి.

వాష్‌వెల్ బార్ సబ్బులోని నూటికి నూరుపాళ్లు శుద్ధ తైలమూలము బట్టలోని ఖాళీలలో ప్రవేశించి నాదటము, గుంజటమూ అక్కరలేకుండానే శుభ్రముగా ఉతుకుటకు హామీ నిచ్చుచున్నది.

అందుచేత వాష్‌వెల్ సబ్బు మీ బట్టలను చాలా బాగా ఉతికటమే కాక, అవి చాలకాలము పని చేయుటకు కూడా తోడ్పడును.

కేరళ వాష్‌వెల్ బార్ సోప్

WASHWELL BAR SOAP

కేరళ సోప్ ఇన్‌స్టిట్యూట్, కోజికోడ్.

ఆంధ్ర ప్రభుత్వ పారిశ్రామిక, వాణిజ్యశాఖలోని ఒక విభాగము

గంటల పంచాంగం

శ్రీ దుర్ముఖి సం॥ మాఘ బ॥ నవమి 1957 సం॥ ఫిబ్రవరి 22 శుక్రవారం
శు॥ నవమి పూర్తి అనూ 7-41 వర్జ్యం 13-48 ల 15-27 కు.
బ॥ నవమి ఫిబ్రవరి 23 శనివారం శు॥ నవమి 7-34 జ్యేష్ఠ 9-36 వర్జ్యం 18-26 ల 20-12 కు.

ఆంధ్రపత్రిక

ఓడితే యది యొరరించిన
పరమర యప్రియము కవ మనంబున కగు దా
పొందుంత నవిపేయకునికి
పరాయణము పరమదర్మ పథములెల్లన్
(మహాభారతము)

శ్రీ దుర్ముఖి సం॥ మాఘ బ॥ నవమి
శుక్రవారం

బ్రిటన్, అమెరికాల పక్షపాత వైఖరి

పాత తీర్మానాలగతి ఏమైనా, కాశ్మీరుపై మరొక తీర్మానం చేసి పాకిస్తాన్‌ను తృప్తిపరచడం తమధర్మం అని అమెరికా, బ్రిటన్ ప్రతినిధులు భావిస్తున్నారు. ఆస్ట్రేలియా, క్యూబాలతో చేరి బ్రిటన్, అమెరికాలు ప్రతిపాదించిన తీర్మానం చిత్తు అయిపోతుందని ఆ తీర్మానానికి కొలంబియా, రష్యాలు నవరణలు ప్రతిపాదించినప్పుడే స్పష్టమైనది. నాలుగురాజ్యాల తీర్మానమూదానికి కావలసిన వోట్లు లభించినా, సోవియట్ రష్యా వీటో ప్రయోగించగలదని పశ్చిమరాజ్యాలకు తెలుసును. అయినా, పశ్చిమాసియాలోని ప్రధాన అరబ్ రాజ్యాలన్నీ బ్రిటన్ అమెరికాలకు వ్యతిరేకం కావడంవల్ల, పాకిస్తాన్‌ను అయినా తమ కూటమిలో వుంచుకోవాలని ఈ దేశాలవారు తీర్మానాన్ని ప్రతిపాదించారు. పాకిస్తాన్ వాదాన్ని సమర్థించడానికి, మండలిచే అంగీకరింపచేయడానికి తాము చేయకల్గినదంతా చేసినామని, రష్యా అడ్డురావడంవల్ల తమ ప్రయత్నాలు ఫలింపలేదని బ్రిటన్, అమెరికా ప్రతినిధులు పాకిస్తాన్‌కు చెప్పుకోగలరు. తమతో వుంటున్నవారికి తాము ఎన్నడూ అన్యాయం చేయమని, కాశ్మీరు విషయంలో అది స్పష్టమైనదని, పశ్చిమ రాజ్యాలవారు ప్రచారం చేసుకోవచ్చును. ఇందువల్ల బ్రిటన్, అమెరికా ప్రతినిధులు వారి నదుద్దేశాలను నిరూపించుకోడానికి ఎన్ని ప్రసంగాలు చేసినా వారి అసలు ఉద్దేశాలుమాత్రం బయటపడిపోయినవి.

కాశ్మీరుపై, పాకిస్తాన్‌ను తృప్తిపరచే ఉద్దేశంతో ప్రతిపాదించిన తీర్మానంవల్ల పశ్చిమ రాజ్యాలు సాధించినది ఏమిటి? ఈ తీర్మానంపై జరిగిన చర్చలవల్ల కాశ్మీరు సమస్యా పరిష్కారం సులభమైనదా? లేదు. పాకిస్తాన్‌లో శ్రీ సురావర్దీ ప్రభుత్వం ఏమైనా బలపడిందా? లేదు. భారత ప్రభుత్వంపై కొంత దుష్ప్రచారం చేయడానికి మాత్రమే భద్రతామండలి చర్చ ఉపయోగపడినది. అయితే ఆ ప్రచారం ఫలితాలను బ్రిటన్, అమెరికాలే అనుభవింపవలసి వుంటుంది.

భారతదేశం ఇక ఎంతో కాలం కామన్వెల్తులో వుండదు. పశ్చిమాసియాలో బ్రిటన్ సైనికచర్యలను ప్రారంభించినప్పుడే, అందుకు అసమ్మతి తెలిపి భారతదేశం కామన్వెల్తు నుంచి వైదొలగాలని శ్రీ రాజగోపాలాచారితో సహా అనేకమంది ప్రముఖ రాజకీయ వేత్తలు హెచ్చరించారు. కాని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ అందుకు సుముఖంగా లేరు. మేము కూడా అదే అభిప్రాయాన్ని వెల్లడించితిమి. కాని బ్రిటన్ పశ్చిమాసియా అనుభవాన్ని సద్వినియోగం చేసుకోలేదు. పశ్చిమాసియాలో పొందిన పరాభవానికి భారతదేశమే కారణమనే భావంతో బ్రిటన్ ప్రవర్తిస్తున్నది. కామన్వెల్తు రాజ్యాల్లోనే స్పర్ధలు, వైషమ్యాలు ప్రోత్సహించడానికి ప్రయత్నిస్తున్నది. రెండు కామన్వెల్తు రాజ్యాల మధ్య వివాదాలు ఏర్పడినప్పుడు తటస్థంగా వుండవలసిన బ్రిటన్, ఆస్ట్రేలియాలు కాశ్మీరువిషయం వచ్చేసరికి పక్షపాతంతో వ్యవహరించినవి. తీర్మానాన్ని తయారు చేయడంలోనూ, ఆ తీర్మానం రష్యా వీటోకు ఆహుతి అయిన అనంతరం ఏర్పడిన పరిస్థితులను పరిశీలించడంలోనూ బ్రిటన్, అమెరికా ప్రతినిధులు పాకిస్తాన్ ప్రతినిధితోనే మంతనాలు సాగించారు. లాంఛనంగానైనా భారత ప్రతినిధితో సంప్రతించలేదు. కాశ్మీరు విషయంలో పాకిస్తాన్ - భారతదేశాలమధ్య రాజీ కుదర్చడమే బ్రిటన్, అమెరికాల ఉద్దేశమైతే ఆ దేశాల ప్రతినిధులు తీర్మానాన్ని తయారు చేయడంలో భారత ప్రతినిధిని సంప్రతించక పాకిస్తాన్ ప్రతినిధిమాత్రమే ఎందుకు సంప్రతించవలసి వచ్చినది? అదే విధంగా పాకిస్తాన్ ప్రతినిధి వాదం విని, భారత ప్రతినిధి వాదం పూర్తికాకముందే ఆ వాదాన్ని విన్నట్లు తీర్మానాన్ని ఎందుకు తయారుచేశారు?

బ్రిటన్, అమెరికాల వైఖరి ఫలితంగా, సోవియట్ రష్యా వీటో వల్లా భారతదేశం ఇక కాశ్మీరు విషయంలో సమితి చర్చలను, తీర్మానాలను గమనింపవలసిన అవసరం లేకుండా పోయినది. బ్రిటన్, అమెరికాలేగాదు, వాటిని ఆశ్రయించుకొనివున్న రాజ్యాలన్నీ ఏకమైనా కాశ్మీరును పాకిస్తాన్‌కు కట్టిపెట్టలేరు. అయితే భారతదేశ రాజకీయాల్లోనే కొన్ని క్రొత్త సమస్యలు ఏర్పడినవి. ఈ యెన్నికల్లో కమ్యూనిస్టు పక్షంవారు "రష్యా వీటో"ను గురించి విశేషంగా ప్రచారం చేయవచ్చును. అందువల్ల ఎన్నికల ఫలితాల్లో మార్పు వుండకపోయినా ప్రజల అభిమానాల్లో మాత్రం పెద్ద మార్పు రాక తప్పదు.

ఒకవోటు మాకు ఇంకోటి కాంగ్రెసుకు

ప్రజాసోషలిస్టుల ప్రచారంపై నెహ్రూ విమర్శ

కర్నూలు, ఫిబ్రవరి 20: "ఒకవోటు మాకు, ఇంకోవోటు కాంగ్రెసుకు" అని ప్రజాసోషలిస్టులు అలహాబాదు నియోజకవర్గంలో ప్రచారం చేస్తున్నట్లు తమకు తెలియవచ్చిందని ప్రధాని శ్రీ నెహ్రూ నేడొక ఎన్నికల ప్రచార సభలో అన్నారు. ఆయన ఇలా విమర్శించారు.

"లోక్‌సభకు, విధాన్‌సభకు వేర్వేరుగా వోటు చేయమని ఎలా అడుగుతున్నారో నాకు అర్థంగాదు. ఒక సైనికుని రెండు సైన్యాలలో వుండమని ఎలా కోరగలరు? ఈ ఎత్తుగడలు కనిపెట్టివుండండి. దేశాన్ని ముందుకు తీసుకుపోగలది కాంగ్రెసు మాత్రమే."

అసఫ్‌నగర్ నియోజకవర్గంలో కొట్లాట

హైద్రాబాదు, ఫిబ్రవరి 21: అసఫ్‌నగర్ నియోజకవర్గంలో రెండు పక్షాల మధ్య కొట్లాట జరిగినందున నలుగురిని పోలీసువారంతా అరెస్టుచేశారు.

కాశ్మీర్ తీర్మానం: రష్యా వీటో

(1 వ పేజీ తరువాయి)

దౌర్భాగ్యపు ఆలోచన గూడా వుంది. అది సమితి ధర్మశాస్త్రాలకు పూర్తిగా విరుద్ధం. ఇక ఇప్పుడు అమెరికా ప్రతిపాదించిన ఈ కొత్త తీర్మానంలో ఆ పాతిదాన్ని మించిన కొత్తి ఏమీ కన్పించడంలేదు. పైగా ఈ మండలి విధులకు సంబంధించిన సంగతి ఇందులో లవలేశం కన్పించదు. సమితి ధర్మశాస్త్రాలకు విరుద్ధంగావున్న ఏ తీర్మానైనా సరే మేము వీటో చేస్తాము.

రష్యా, కొలంబియా సవరణల నిరాకరణ

ఈ రగడ అంతికే ముందు, రష్యా సవరణలను త్రోసివేసిన అనంతరం, కొలంబియా సవరణలను ఓటుకు పెట్టారు. బ్రిటిష్ ప్రతినిధి కొలంబియా ప్రతినిధిని వాటిని ఓటుకు పెట్టవద్దు అని కోరారుగాని, కొలంబియా ప్రతినిధి అందుకు ఒప్పుకోలేదు. ఓటుకు పెట్టించారు. వాటికి అనుకూలంగా ఒక్క ఓటుమాత్రం పడింది. వ్యతిరేకంగా ఎవ్వరూ ఓటుచేయలేదు. తిక్కిన పది మంది సభ్యులు తటస్థంగా వూరుకున్నారు.

రష్యా సవరణలమీద ఓటింగు ఈ విధంగా వుంది. అనుకూలంగా ఒక్క ఓటు; అది రష్యాది. ప్రతికూలంగా రెండుఓట్లు: క్యూబా, ఫిలిప్పైన్‌లవి. తటస్థంగా 8 ఓట్లు: అవి బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సు, చైనా, ఆస్ట్రేలియా, కొలంబియా, ఇరాక్, స్వీడన్‌లవి.

కొలంబియా సవరణలకు ఒక్క కొలంబియా ఓటు తప్ప ఇంకోఓటు రాలేదు.

కృష్ణమీనన్ హెచ్చరిక

ఈ ఓటింగుకు ముందు భారత ప్రతినిధి శ్రీ కృష్ణమీనన్ చర్చలో రెండవసారి ప్రమేయం పెట్టుకొని, నాల్గు రాజ్యాల తీర్మానంలో రాజీపద్ధతి ఏమీ లేదని, దానివల్ల పరిస్థితి అద్వాన్నం అయిపోతుందని హెచ్చరించారు. యుద్ధం పిచ్చి ఎత్తి కొట్టుకుంటున్న కుక్కలను పిలిచి అన్నం పెట్టడంగా ఈ తీర్మానం వుంది అన్నారు.

(శ్రీ మీనన్ తొలి ప్రసంగ విడిగా ప్రకటింపబడినది.)

మాఅభిప్రాయంలో ఈ తీర్మానం ఉపద్రవానికి నాందిగా కన్పిస్తున్నది అని స్పష్టంచేశారు.

శ్రీ మీనన్ ముందు ఒకసారి రెండు గంటలసేపు మాట్లాడి ఆవెంటనే సామ్మసిల్లి పడిపోగా, డాక్టర్లు, సహచరులు, ఆయన్ను ఆయనగదికి తీసుకుపోయారు. ఇప్పుడు ఈ రెండో ప్రసంగం గూడా బాధపడుతూనే చేశారు. తల చేతులతో పట్టుకొని, ప్రసంగాన్ని ముగించారు. ఒక సందర్భంలో డా॥ విలియం హిట్‌జిగ్ సహాయం చెయ్యడానికి రాగా, వద్దని, శ్రీ మీనన్ తన సలహాదార్లతో మంతనాలుచేశారు.

ఇవ్వాళ్లి శ్రీ మీనన్ మొత్తం 3 గంటలసేపు మాట్లాడారు. జబ్బుగా వున్నాగూడా ఆయన దాన్ని పాటించలేదు. ఈ రెండు ప్రసంగాలలోను రెండో ప్రసంగం ఒకగంటసేపు పట్టింది. ఈమాట్లాడుతున్నప్పుడు ఆయన అసలు శక్తిఅంతా కన్పించింది. జబ్బుగావున్న మనిషి మాట్లాడినట్లులేదు. మహా వక్త మాట్లాడుతున్నట్లు వుంది. ప్రసంగం ముగించిన అనంతరం ఆయనలో అలసట అంతా కన్పించింది. బడలిక కన్పించింది. అప్పుడు ఆయన తన కార్యదర్శి భుజాలమీద చేతులుఆన్చి, ఆతను బాసటగా మండలి మందిరంలోంచి వెళ్ళిపోయినారు.

ఈమండలిలో ఆదిలో బ్రిటను,అమెరికా, క్యూబా, ఆస్ట్రేలియాలు తెచ్చిన తీర్మానంలో (1) జారింగ్‌ను భారతదేశానికి పండించడం. (2)సమితిసైన్యాలను కాశ్మీరులో దింపడాన్ని గురించి ఆలోచించడం, మొదలైన అంశాలు వున్నాయి. ఇప్పటి తీర్మానంలో శ్రీ జారింగ్ మన్యవర్తిత్వింతప్ప తక్కిన అంశాలు లేవు. ఇక అందులో, ఇందులో సమానంగావున్న అంశం ఒక్కటివుంది. అది, శ్రీ జారింగ్ 1957 ఏప్రిల్ 15 లోపల తన కృషిఫలితాన్ని మండలికి నివేదించాలి అన్నది.

మొదటి తీర్మానం మీద చర్చలో ముందు భారతప్రతినిధి శ్రీ కృష్ణమీనన్ మాట్లాడారు. అనంతరం అమెరికా ప్రతినిధి, బ్రిటిష్ ప్రతినిధి, మాట్లాడారు. వీరి ప్రసంగాల అనంతరం సభను మధ్యాహ్నానికి వాయిదావేశారు. మధ్యాహ్నం సమావేశంలో ఇరాక్ ప్రతినిధి, రష్యా ప్రతినిధి, కొలంబియా ప్రతినిధి, ఫిలిప్పైన్స్ ప్రతినిధి,మాట్లాడారు. ఆ అనంతరం తిరిగి మీనన్ మాట్లాడారు.

కాశ్మీర్ భారత అంతర్భాగమని సమితి గుర్తించింది

మీనన్ రెండవ ప్రసంగం

శ్రీ మీనన్ తమ ఈ రెండో ప్రసంగంలో ఈలా అన్నారు. కాశ్మీర్‌లో నిన్నైనికి కరణాన్ని గురించి కొంత పని జరిగిందని కొంతమంది ఇక్కడ కబుర్లు కొట్టిపోతున్నారు. అటువంటి దేమీ జరగలేదు. ఇక జరిగిందేమన్నా వుంటే, అది భారతదేశంద్వారానే జరిగింది. భారతదేశం కాశ్మీర్ మంచి, తన సైన్యంలో చాలాభాగాన్ని ఉపసంహరించివేసింది. అయినా ఆ సంగతిని ఇక్కడ ప్రవేశపెడుతున్న తీర్మానాలలో ఉటంకించాలన్న, సామాన్యపు మర్యాదగూడా,ఈనాల్గు రాజ్యాలకు లేకపోయింది.

పూర్వం సమస్యను గూర్చి ఎన్నో చర్చలు జరిగాయి. అవిఅన్నీ ఇప్పుడు చరిత్రకు సంబంధించిన విషయాలు. ఇప్పుడు మేము ఏమిమాట్లాడినా, ఏమి చేసినా, ఆ చరిత్ర ఆధారంగానే మాట్లాడుతాము గాని, మరోవిధంగా మాట్లాడము. ఆచరిత్ర ఆధారంగా చేస్తామేగాని,మరోవిధంగా చెయ్యము.

కాశ్మీర్ ప్రభుశక్తిని సమితి గుర్తించింది ఎప్పుడూ లేదని కొంతమంది ఇక్కడ వాదించారు అదినిజంకాదు. కాశ్మీర్ ప్రభుత్వం ప్రభుశక్తి సమితి ఆదినుంచీ గుర్తిస్తూ వచ్చింది. ఇక ఈ విషయం అటో, ఇటో, తేలేదాక, కాశ్మీర్, భారతదేశంలోఅంతర్భాగం, అని గూడా గుర్తించింది.

ఫిలిప్పైన్ ప్రతినిధి కాశ్మీర్ మీద భారతదేశానికి గాని, పాకిస్తాన్‌కు గాని సార్వభౌమాధికారం లేదని వాదించారు. ఇది కాశ్మీర్ విషయంలో భారతదేశం, పాకిస్తాన్‌ల స్థితి ఒక్కటే నని అనడంకోసం చేసిన వాదన. అట్లా వాదిస్తే, ఆ అధికారం కాశ్మీర్ మహారాజుకు దత్తం అవుతుంది. అంతేగాని, అట్లా ఆ కౌశంలో వ్రేళ్లాడుతూ వుండదు.

సమితి కాశ్మీర్ సంఘం గూడా భారతదేశం స్థితి, పాకిస్తాన్ స్థితి, ఈ విషయంలో ఒక్కటి అనలేదు. సమానం అనలేదు. ఈ మండలి ముందు పూర్వం జరిగిన చర్చలకు, ఇప్పుడు జరుగుతున్న చర్చలకు అర్థం అదే. ఇంకా ఏమీలేదు.

ఇప్పుడు ఈ ఫిలిప్పైన్ ప్రతినిధి, ఈ విషయంలో ఈ రెండు దేశాలను ఒకస్థితిలో వుంచాలని ప్రయత్నిస్తున్నారు. పాకిస్తాన్‌గూడా ఆదినుంచీ ఇందుకోసమే తాపత్రయ పడుతోంది. కాని ఇప్పుడు ఈ ఫిలిప్పైన్ ప్రతినిధి ముందుకువచ్చేదాకా, తన్ను సమర్థించగల బుద్ధిమంతుడు పాకిస్తాన్‌కు దొరకలేదు.

కాశ్మీర్‌కు విదేశీసేనలు భారతదేశ అతిక్రమణే

ఇప్పుడు ఇక కాశ్మీర్‌లో సమితి సైన్యాలని చెప్పి విదేశీ సైన్యాలను దింపడానికిగూడా ఎత్తువేస్తున్నారు. ఇప్పుడు నేను ఒక్కటేవిషయం చెప్పదలచుకున్నాను. కాశ్మీర్ అంతా భారతదేశంలోని ఒక అంతర్భాగం. పాకిస్తాన్ ఆక్రమణలో కొంత భాగం. అదేమాట ఇంతకుముందు చెప్పినదీ అంటే, ఆ దేశం, భారతదేశం మీద దురాక్రమణచేసి, ఆ భాగాన్ని ఆక్రమించుకుంది. అందువల్ల అది పాకిస్తాన్ దురాక్రమణలోవున్న భారతభూభాగం అవుతుంది. ఇప్పుడు అక్కడ ఎవరు తమసైన్యాలను దింపినా, అక్కడికిపంపే సైన్యాలకు తమ సైన్యాలను ఎరువు ఇచ్చినా, మాతో వారు చేసుకున్న ఒప్పందాలను భగ్నం చేసినట్లే మేము భావిస్తాము. మా భూమిని అతిక్రమిస్తున్నట్లే ఎంచుతాము.

బ్రిటిష్ ప్రతినిధి వాదం: మీనన్ జవాబు

బ్రిటిష్ ప్రతినిధి, ఈతీర్మానంవల్ల భారతదేశానికి ఎంతోమేలు జరిగిపోతుందన్నట్లు మాట్లాడారు. ఈతీర్మానం మా ఆమోదానికి రావాలంటే, ఎట్లా మాట్లాడితే బాగుంటుందో అని ఆలోచించుకుని, అట్లా మాట్లాడారు. ఈ తీర్మానంలో ఏదో మహామేరువు వంగివస్తోందని మేము భావించాలనే ఆలోచనే, ఇక్కడ మాట్లాడిన చాలామంది ప్రసంగాలలో కన్పిస్తున్నది.అయితేఇటువంటి ప్రసంగాలతో తీర్మానంలోని అర్థం, లక్షణం మారతాయా? మారవు.

సర్ పిలిర్సన్ డిక్సన్ వాక్చాతుర్యం మెచ్చుకోదగిందిగావుంది. నేను నిజంగా ఆయన్ను ఆ చాతుర్యానికి మెచ్చుకుంటున్నాను. బ్రిటిష్ ప్రభుత్వానికిసూగా తాము చెబుతున్నదాన్ని భారతదేశం అంగీకరించాలని వుంది. మేము మిమ్మల్ని దీన్ని అంగీకరించవలసిందంటున్నాము. అంగీకరించండిఅన్న ధోరణి వారిలో బాగా కన్పిస్తోంది. అందులో అనుమానం అవగింజంతి గూడా లేదు.

కాని భారతదేశం వారిఆజ్ఞలనుపాలించడానికి సిద్ధంగా లేదు. ఈ తీర్మానం వల్ల అసలుస్థితికి వచ్చేప్రమాదం ఏమీ లేదని ఎంతి వాదించినా, అసలుసంగతి పరిసిపోదు. ఆపరిస్థితిని మార్చివేసే లక్షణాలన్నీ ఈతీర్మానంలో వున్నాయి. అందుచేత అరకంనైఖరి మేము ఎన్నడు మెచ్చుకోలేము; ఆమోదించలేము.

దురాక్రమణరాజ్యం ప్రతిపాదన ఆమోదించాలా?

మామీద పాకిస్తాన్ దాడి చేసింది. ఆదాడిచేసిన పాకిస్తాను ఒక ప్రతిపాదన చేసింది. దాన్ని భద్రతామండలి లోని ఒక నాల్గురాజ్యాలుఆమోదించి, మరో కొన్నిరాజ్యాలచేత ఆమోదింపచేశాయి. అందువల్ల మేముగూడాఆమోదించాము అని సాప్రజలకు చెప్పమని ఈ అందరు కోరుతున్నారు. అట్లా ఆమోదించడం గాని, ఆమోదిస్తే దాన్ని ప్రజలకు అందజెయ్యడంగాని ఎట్లా? ఆపనిని మేము ఎట్లా చెయ్యగలము? చెయ్యము.

తొమ్మిది సంవత్సరాలుగా పాకిస్తాన్ తన ఆక్రమణలోవున్న కాశ్మీర్లో తన సైనికబలాన్ని పెంచుకుంటూవచ్చింది.అయితే మేము అట్లా చెయ్యము. చెయ్యడానికి అన్నివిధాల హక్కులు మాకు వున్నాయి. కాని మేము చెయ్యము. సైనికబలాన్ని ఎన్నడూ ప్రయోగించము. కాని మా దేశంమీద ఎవరన్నాపడ్డారో అప్పుడు ఎంతగట్టిగా బుద్ధి చెప్పాలో, అంతగట్టిగానూ, బుద్ధి చెబుతాము. మాప్రజల పేరుపెట్టి ఈమాటలు చెబుతున్నాను. దురాక్రమణ ఇక మేము ఎన్నడూ సహించము; మాప్రజలు అంతికన్నా సహించరు.

యుద్ధం పిచ్చివ్రత్తిన కుక్కలకు మేత

ఈతీర్మానంలో, అంతా నయవాగ్దానంలోకి పోతున్నట్లు మాట్లాడారు. ఇందులో అదేమీ లేదు. యుద్ధమదం ఎత్తి కొట్టుకుంటున్న కుక్కలకు మాంసం భోజనం పెడుతున్నట్లు వుంది ఈ తీర్మానం, అంతికన్నా ఇందులో మరో మంచి విషయం లేదు. మాఅభిప్రాయం చెబుతున్నాను. ఈతీర్మానం ప్రమాదగర్భితంగావుంది. ఇది మంచిదికాదు.

తీర్మానానికి ఇరాక్ మెచ్చుకోలు

శ్రీ మీనన్ కంటే ముందు ఈముధ్యాహ్నం సమావేశంలో ఇరాక్ ప్రతినిధి, రష్యా ప్రతినిధి, కొలంబియా ప్రతినిధి, ఫిలిప్పైన్స్ ప్రతినిధులు మాట్లాడారు. ఇరాక్ ప్రతినిధి శ్రీ హషీం జవాద్ నాల్గు రాజ్యాల తీర్మానాన్ని చాలా మెచ్చుకున్నారు. ఈతీర్మానంలో సమితిసేనల ప్రస్తక్తి వున్నదంటే దీన్నిగూర్చి గూడా భారత పాకిస్తాన్‌లలో మండలి అధ్యక్షుడు చర్చించాలని చర్చించడం కోసమూ, వున్నది కాని, మరో అందుకు లేదన్నారు. ఈ సమితిబలాను ప్రయోగించడం అంటూ, అవసరమైతే, సమితి సూత్రాలను అనుసరించి ప్రయోగించాలన్నదే, అందరి అభిప్రాయమూను అని చెప్పారు. ఈ తిగాదా శాంతియుతంగా పరిష్కారం కావాలనే మా ప్రభుత్వం ఆశిస్తున్నది. భారతదేశం, పాకిస్తాన్, తమ తేల్వితేటలను అన్నింటిని ఉపయోగించి, దీనిని అట్లా పరిష్కరించుకోగలవనే మేము అనుకుంటున్నాము. న్యాయంగా, ధర్మంగా, ఈ తిగాదా తేలాలి. అందుకే మేమంతా ఈప్రయత్నం చేస్తున్నాము అన్నారు.

సమితిసైన్యం ప్రతిపాదనపై రష్యా విమర్శ

రష్యా ప్రతినిధి శ్రీ ఆర్కాడీ సాబొలేవ్ ఈలా అన్నారు. ఇక్కడఅంతా శ్రీ జారింగ్ దౌత్యాన్ని ఆమోదిస్తున్నారు. కాని ఆయన ఈ దౌత్యానికి పూనుకొని, ఏమిచేయాలి అన్నవిషయంలోనే తేడా కన్పిస్తోంది. ముఖ్యంగా సమితిసేనల ప్రస్తక్తి విషయమై ఏకీభావం లేదు.

ఇప్పుడు నేనువిన్న అన్ని ప్రసంగాలలో విన్పించిన విషయం ఒకటే. కాశ్మీర్‌లో జనవాక్యాన్ని జరిపించడానికి, సమితిసేనలను అక్కడకుపంపించాలి. అయితే ఇది సమితి సూత్రాలకు అనుగుణమైన నిర్ణయంగాలేదు. రష్యా భావం ఇది. ఈ సమితిసైన్యం భావానికి, సమితి సూత్రాలకు విరోధం కన్పిస్తోంది.

కాశ్మీర్ సమస్యా పరిష్కారం కోసం అని, ఎన్ని మార్గాలు,శాంతియుతమైనవి, వున్నాయనుకుంటున్నారో, అన్ని మార్గాలనుగురించి శ్రీ జారింగ్ భారతదేశంతోను, పాకిస్తాన్‌తోను, చర్చిస్తే మా కెమీ అభ్యంతరం లేదు. అందుకు మేము సంతోషంగా అంగీకరిస్తాము. కాని సమితి సైన్యం అంటూ, ఒక సాయుధ బలాన్ని, అక్కడికి పంపిస్తే, ఈ సమస్య శాంతియుతంగా తేలదు; అది శాంతియుతంగా దాన్ని తేల్చడమూ, అవదు. అందువల్ల ఇటువంటిసైన్యాన్ని గూర్చిననిర్ణయం చెయ్యడానికి ఇక్కడ ఆధారం ఏమీ లేదు.

కాశ్మీర్ వ్యవహారంలో రెండు పక్షాలఆమోదానికి వచ్చేవిధమైన నిర్ణయం జరగడానికికీలుగా తగుకీలుగా తగుఆలోచనలుచేసి, రష్యా తనసవరణలను ప్రతిపాదించింది.

శ్రీ సాబొలేవ్ ఆనంతరం కొలంబియా ప్రతినిధి శ్రీ ఉరుటియా మాట్లాడారు. తనసవరణలమీద ఓటు బరగవలసిందేనని అన్నారు.

తీర్మానానికి ఫిలిప్పైన్ ప్రతినిధి సమర్థన

ఫిలిప్పైన్సుల ప్రతినిధి బ్రిగేడియర్-జనరల్ రోములో, నేను రష్యా సవరణలను ఆమోదించను; కొలంబియా సవరణలను, ఆమోదించనుఅన్నారు. కాశ్మీర్‌లోముందు నిన్నైనికి కరణాన్ని సాధించవలసివుంది. అప్పుడుగాని పరిస్థితి జనవాక్యం జరగదు. శ్రీ జారింగ్ ముఖ్యంగా సాధించవలసిందిఇదే. సమితి సైన్యాన్ని పంపించడాన్నిగూర్చి భారతదేశంతోను, పాకిస్తాన్‌తోను ఈమండలి చర్చించవచ్చు; ఆసైన్యాన్ని రానివ్వండిఅని వారికిచెప్పవచ్చు.అంతేగాక, మండలిశక్తిగూడా, తన భావం, ఏమిటో, వ్యక్తంచేసే అధికారంవుంది. ఇందులో పాకిస్తాన్ ప్రభుశక్తికి, భారతదేశంప్రభుశక్తికివచ్చినవన్నదంఏమీ లేదు. కాశ్మీర్ ప్రజలు స్వతంత్రంగా తమఅభిప్రాయాన్ని వ్యక్తంచేసేందుకు వీలుగా ఈసైన్యం పోతుందిఅన్నారు.

రష్యాసవరణలు తమకు నచ్చవని అమెరికా

ఉదయం సమావేశంలో అమెరికా ప్రతినిధి శ్రీ జేమ్సుబారోమా మాట్లాడుతూ, ఈ మండలిలో ఒక్క రష్యా ప్రతినిధితప్ప, తక్కిన అందరు సమస్యను సవ్యంగా అర్థంచేసుకున్నారు అన్నారు. ఈతీర్మానంవల్ల ఈసమస్య ఇంకోఅడుగుముందుకు పోతుంది నే అమెరికా భావిస్తోంది. కాని రష్యా మాత్రం అందుకు విరోధమైనభావాన్ని వహించి పనిచేస్తోంది.

రష్యా తనవైఖరికి అనుకూలంగా కొన్నిసవరణలనుగూడా ప్రతిపాదించింది. వాటిని అంగీకరిస్తే, ఈతీర్మానమే అర్థంలేనిదై పోతుంది. నిన్నైనికి కారణాన్ని గురించి, సమితిసైన్యాన్ని గురించి వున్న మాటలను అన్నింటిని తీర్మానంలోంచి తొలగించాలన్న రష్యా కోర్కెలను పాటిస్తే, ఇక అందులో మిగిలేది ఏమీవుండదు. ఈ మండలిలో నేను, ఇంకా ఇతరులు గూడా ఈసమితి సైన్యం ఆలోచన చాలా బాగుందనుకుంటున్నాము. రష్యా ఇంకో విషయంలోగూడా వ్యతిరేకంగావుంది ఈ కాశ్మీర్ వ్యవహారం తగాదా అని మా అందరి భావం గావుంది. రష్యా దీన్ని పట్టి పరిస్థితి అని మాత్రమే భావిస్తున్నది. పైగా శ్రీ జారింగ్ దౌత్యానికి గడువులు పెట్టవద్దంటోంది. అందువల్ల రష్యా వైఖరి మాకు ఎంతమాత్రం నచ్చడంలేదు.

ఈ తీర్మానాన్ని మేము ఎంతో జాగ్రత్తగా తయారుచేశాము. అంతా తులాభూతంగా వుండేట్లు దీన్ని నిర్మించుకువచ్చాము. రష్యాసవరణలు దీన్ని నాశనంచెయ్యడానికి తప్ప మరేందుకు పనికిరావు.

రష్యాకు, కాశ్మీర్‌లో జనవాక్యం జరగాలని కొదనీ ఇందువల్ల తేలిపోతోంది. సమితి సైన్యం ఆలోచన గూడా రష్యా ఇష్టంలేదు. ఎందుచేతో? రష్యాకు ఇటువంటి మంచి ఆలోచనలు ఎంతో మాత్రం నచ్చవు.

పాశ్చాత్యులు కోరేది భారతదేశం మేలే!

ఈనాల్గు రాజ్యాల తీర్మానాన్ని భారతదేశం, పాకిస్తాన్‌ల మేలుకోర్కె నుబాగా ఆలోచించేమేము తెచ్చాము. మండలి తీర్మానాలను అనుసరించి వారి భాగ్యాతిలను నిర్వహించాలంటే, ఏమి చెస్తే బాగుంటుందో, ఆలోచించి, మరీ, ఈతీర్మానాన్ని తెచ్చాము.

భారతదేశంతో పాకిస్తాన్‌తో మాకు స్నేహసంబంధాలు వున్నాయి. పాకిస్తాన్‌లో కొంచెం ఎక్కువ వున్నాయి. సమిష్టి రక్షణ ఏర్పాట్లలో మేము భాగస్వాములం; అందుకు మాకు ఎంత సంతోషమో చెప్పలేను. అయితే ఈ కాశ్మీర్ తిగాదా విషయంలో మేము పట్టి నిష్పాక్షికంగా వ్యవహరిస్తున్నాము. పాకిస్తాన్‌తో మా సంబంధాలు ఇందుకు అడ్డం రావడంలేదు.

ఆస్ట్రేలియా భావం

ఆస్ట్రేలియా ప్రతినిధి శ్రీ డా॥ రోనాల్డువాకర్ మాట్లాడుతూ, శ్రీ మీనన్ ప్రసంగాలను వినగా, వినగా, తనకు శ్రీ జారింగ్ దౌత్యం అత్యంతం అవసరమని లేలిపోయింది అన్నారు. కాశ్మీర్‌కు సమితి సైన్యాలు జనవాక్యాన్నీ జరిపించడంకోసం పంపాలని తాము ఎవ్వరం అనడంలేదని, రష్యా సవరణలు అర్థం లేనివిగా వున్నాయని తమ భావాన్ని వ్యక్తం చేశారు.

కాశ్మీర్ సంగతి రష్యాకు తెలుసా అని బ్రిటన్ ప్రశ్న

అప్పుడు బ్రిటిష్ ప్రతినిధి సర్ పియర్సన్ డిక్సన్ మాట్లాడారు: కొలంబియా సవరణలలో కొన్ని విషయాలు వున్నాయి; కొన్ని విషయాలు లేవు. వుండవలసిన కొన్ని విషయాలను కొలంబియా తన సవరణలలో చేర్చకపోవడం వల్ల, వాటిని ఆమోదిస్తే, ఈ తీర్మానం చెడుతుంది. అందుచేత కొలంబియా ప్రతినిధి తన సవరణలను ఉపసంహరించుకోవడం మంచిది.

రష్యా సవరణలు సైకి చాలా బాగున్నాయి. అంతా రాతికోసం ప్రయత్నం చేస్తున్నట్లు వున్నాయి. కాని అవి సెగ్గలేదు. ఇప్పుడు ఈ తీర్మానం అన్నా, సెగ్గుతుందని ఆశిస్తున్నాను. తొందరగా ఈ మండలి దీన్ని ఆమోదిస్తుందని భావిస్తున్నాను.

బ్రిటిష్ ప్రతినిధి సర్ పియర్సన్ డిక్సన్ గూడా తన చెప్పిన తీర్మానాన్ని రష్యా వీటో చేసినందుకు చాలా విచారించారు. కాశ్మీర్ తగాదాలో ఇంతవరకు ఎప్పుడూ, ఇటువంటపనిని, చెయ్యని, రష్యా, ఇప్పుడు, ఇట్లా చేసినందుకుఆయనతనవిచారాన్ని ముబ్బడిఅవుతున్న దన్నారు. బ్రిటన్‌కు ఈ తిగాదా తేలడంకావాలి. దాన్ని ఆశించి బ్రిటన్‌తరఫున నేను,ఈ తీర్మానాన్ని బలపరుస్తూ, ప్రతిపాదకులలో చేరుతున్నాను. శ్రీ జారింగ్ ఈ తీర్మానాన్నిబట్టి అయినా, భారతదేశం పాకిస్తాన్‌లకు పోగల్గుతారని, పోయి నిన్నైనికీకరణాన్ని గురించి ఆ దేశాల ప్రభుత్వాలతో చర్చించ గల్గుతారని భావిస్తున్నాను.

భారత్ అంగీకరించని తీర్మానం వీటో తప్పదు

—రష్యా హెచ్చరిక

రష్యాప్రతినిధి అప్పుడు మాట్లాడాగు: ఈ తీర్మానంలో పాత తీర్మానం పాశే తప్ప కొత్తఏమీ లేదు. ఆతీర్మానాన్ని భారతదేశం అంగీకరించలేకపోయింది. భారతదేశం అంగీకరించలేని, ఏ తీర్మానైనా సరే, నేను వీటోచేస్తాను.

నేను మొదటి నాల్గు రాజ్యాల తీర్మానాన్ని, ఊరికే, వీటో చెయ్య

ఇజ్రేల్ ఉపసంహరణపై సామ్యధోరణి పనికిరాదు

తొలగేదాకా వత్తిడి చేయక తప్పదని సమితికి ఐక్ హెచ్చరిక

దురాక్రమణ జరిపిన దేశానికి హామీలు అడిగే హక్కు ఎక్కడిది అని ప్రశ్న?

వాషింగ్టన్, ఫిబ్రవరి 20: సమితి తీర్మానాల ననుసరించి గాజా, అకాబా ప్రాంతాలనుండి వైదొలగాలని ఇజ్రేల్‌పై సమితి ఒత్తిడి చేయడం మినహా గత్యంతరంలేదని అమెరికా అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్ టెలివిజన్ ప్రసార ప్రకటనలో స్పష్టంచేశారు.

పశ్చిమాసియా పరిస్థితిపై సమితివిఫలం కావడానికి వీలులేదని కూడా ఆయన హెచ్చరించారు. హంగరీ ప్రజలను సైనికుల సహాయంతో అణగద్రొక్కిన సోవియట్ యూనియన్ చేత సమితి తన తీర్మానాలను అమలు పరచలేకపోయిందనే కారణంతో ఇజ్రేల్ తిప్పను విస్మరించ కూడదన్నారు.

తన సైన్యాలను ఉపసంహరించడానికి ఇజ్రేల్ అంగీకరించకపోతే, ఇజ్రేల్‌పై ఆంక్షల ప్రతిపాదనను అమెరికా సమర్థించేదీ, లేనిదీ ఆయన స్పష్టంగా తెలియజేయలేదు. కాని సోవియట్ యూనియన్ పట్టతీసికొని వచ్చిన నైతిక వత్తిడినే ఇజ్రేల్‌కు కూడా వర్తింపచేయవలసి రావడం దురదృష్టం అన్నారు.

ఇదివరలో పాలస్తీనా యుద్ధవిరామ ఒప్పందాన్నీ, అంతర్జాతీయ న్యాయసూత్రాలను ఈజిప్టు భగ్నం చేసిందనే కారణంతో, ఇజ్రేల్‌పై అమెరికా ఎలాంటి చర్యకూ తీసికోరాదని కొంతమంది సూచించారు. కాని ఈజిప్టు ఉల్లంఘించడం వల్ల, ఆదేశంపై ఇజ్రేల్ దాడి చేయడాన్ని సమర్థించడానికి వీలులేదన్నారు ఐసెన్‌హోవర్.

ఈజిప్టు అడ్డగిస్తుందనే భావం ఇజ్రేల్‌కు కూడదు

సూయజ్ కాలువ, అకాబా ఆఖాతంలో తమ నౌకలరాకపోకలకు ఈజిప్టు అడ్డగిస్తుందనే భావంతో తన్న హామీ ఉంటే తప్ప ఇజ్రేల్ వైదొలగనని పట్టుపట్టడంలో అర్థం లేదన్నారు. యుద్ధవిరామ ఒప్పందాన్నీ, అంతర్జాతీయ న్యాయసూత్రాలను ఇకముందు ఈజిప్టు భగ్నంచేస్తే, ఈ విషయంపై స్థిరమైన నిశ్చయంతో సమితి వ్యవహరిస్తుందన్నారాయన.

హామీ కావాలని ఇజ్రేల్ పట్టుపట్టడంవల్ల ఒక ప్రాథమిక సూత్రం తలెత్తిందన్నారు. సమితి ఉద్దేశానికి వ్యతిరేకంగా ఒక దేశం మరో, మరో ప్రాంతాన్ని ఆక్రమించుకొని, అక్కడ నుండి వైదొలగడానికి దురాక్రమణ చేసినదేశానికి హామీలు కోరే హక్కు ఉందా అనే విషయం తేలవలసి ఉందన్నారు.

సమితి భవిష్యత్తుకే ఆఘాతం కలిగే ప్రమాదం

పశ్చిమాసియాలో శాంతిని నెలకొల్పే సమర్థత సమితికి లేదని అంగీకరించడమా ఇజ్రేల్‌ను వైదొలగ చేయడంలో సమితి నిశిత వైఖరిని అవలంబించాలనడమా ఇప్పుడు తేలవలసి ఉందన్నారు. ప్రస్తుత పరిస్థితివల్ల సమితి భవిష్యత్తుకు, పశ్చిమాసియాలో శాంతికీ ఆఘాతం కలిగే ప్రమాదం ఉందన్నారు.

సమితి విఫలం కావడం, దూరదృష్టిలో ఆలోచిస్తే ఇజ్రేల్ శ్రేయస్సుకే భంగకరమని హెచ్చరించారు. సమితి విఫలంకావడం సమితికి ప్రమాదకారణమే కాదు; పశ్చిమాసియా సమస్యల శాంతియుత పరిష్కారానికి అవకాశం లేకుండా పోతుందన్నారు.

సమితి విఫలం కావడానికి వీలు లేదు. శాంతిస్థాపన దృష్ట్యా ఇజ్రేల్‌ను ఉపసంహరింప చేయడంలో సమితికి తీవ్రమైన ఒత్తిడిచేయడం మినహా గత్యంతరం లేదనే భావిస్తున్నానన్నారు.

ఇజ్రేల్ సైన్యాలనైదొలగిపోతే, పశ్చిమాసియా సమస్యా పరిష్కారంలో ముఖ్యమైన అడ్డంకు తీరిపోతుందన్నారు. ఈ అడ్డం తొలగిపోతే, సమితి మిగిలిన ముఖ్యమైన పనులను చక్కదిద్దుకొనడానికి అవకాశం కలుగుతుంది.

ఇజ్రేల్ మనుగడకు భంగం రాకూడదు

ఐతే, ఇజ్రేల్ మనుగడకు, దేశాభివృద్ధికి గౌరవం ఉండాలి; బిటి కాలాటి ధోరణం రాకూడదు అన్నారు.

ఈ విషయ సమస్యపై శాంతియుతంగాను, సహనంగాను పరిష్కరించుకోవాలని చెప్పడంలో ఇంతవరకూ నేను చెప్పింది ఒక్క అడుగు ముందుకు వేయడం మాత్రమే, కాని ఈ సమస్య భవిష్యత్తు ఏవిధంగా వుంటుందో చెప్పలేనన్నారు.

కాంగ్రెసు నాయకులతో ఐక్ సంప్రదింపులు

కాంగ్రెసులోని రిపబ్లికన్, డెమొక్రాట్ పక్షాల నాయకులతో ఇజ్రేల్‌పై ఆంక్షలను అమెరికా సమర్థించాలా, వద్దా అనే విషయంపై ఐసెన్‌హోవర్ జరుపుతున్న సంప్రదింపులు యింకా పూర్తి కాలేదు.

గాజాలో సమితి దళాలు

గాజా తూర్పు భాగంలో ఉన్న సమితి దళాలతో డచ్, నార్వేజియన్ లాలు చేరాయని ఎల్ అరిష్‌లోని సమితి ప్రతినిధి తెలిపారు. ఈ దళాలు ఇంకా తూర్పుగా వెళ్లడానికి ఉత్తర్వు కోసం ఎదురుచూస్తున్నాయని ఆయన తెలిపారు.

సమితి సమావేశం శుక్రవారానికి వాయిదా

న్యూయార్క్, ఫిబ్రవరి 20: పశ్చిమాసియాపై గురువారం నాడు జరగవలసిన సమితి సమావేశాన్ని శుక్రవారానికి వాయిదా వేసినట్లు ప్రకటించారు.

ఇజ్రేల్ ఆరోపణ

టెరూసలెం, ఫిబ్రవరి 20: క్రిందటి నెలలో తాము ఖాళీచేసిన సినాయ్ ముఖ్యపట్టణమైన ఎల్ అరిష్‌ను సైనికశూన్యంగా ఏర్పాటుచేశారని తమకు నమ్మకంగా తెలుస్తోందని ఇజ్రేల్ ప్రభుత్వం ప్రకటించింది.

జోర్డాన్‌కు అరబ్ రాజ్యాల సహాయం

మొదటివాయిదా వచ్చేనెలలో చెల్లింపు

అమన్, ఫిబ్రవరి 20: జోర్డాన్‌కు ఈజిప్టు, సిరియా, సౌదీ అరేబియాలు ఆర్థిక సహాయం చేస్తామని ఇచ్చిన వాగ్దానం ప్రకారం, ఈ సహాయంలో మొదటి వాయిదాను వచ్చేనెలలో చెల్లిస్తున్నారని జోర్డాన్ ఆర్థికమంత్రి శ్రీ సలేహుకాన్ తెలిపారు.

ఈ దేశాలు జోర్డాన్‌కు సాలీనా 12కోటి లక్షల పౌనలు సహాయంచేస్తాయి. ఈ మొత్తంలో సగంభాగాన్ని వచ్చే నెలలో చెల్లిస్తున్నారు.

ఈజిప్టుపై బ్రిటన్ దురాక్రమణ ఫలితంగా ఇంతవరకూ బ్రిటన్ చేస్తున్న సహాయాన్ని జోర్డాన్ విడనాడిందన్న విషయం పాఠకులకు తెలిసిందే.

లెబనాన్, సిరియాలకు రాకపోకల బంద్

డెమాస్కస్, ఫిబ్రవరి 20: లెబనాన్ ప్రాంతంలోని సిరియా బాహాటాలపై సాయుధ దాడులు జరిపినందువల్ల లెబనాన్‌కు సిరియానుండి ప్రయాణాలు చేయరాదని సిరియా ప్రభుత్వం ప్రకటించింది.

ఈ దేశాల ప్రధానులు శేవు ఒక సరిహద్దు గ్రామంలో కలిసికొని సంప్రదింపులు జరపడానికి అంగీకరించారని తెలుస్తోంది.

రాష్ట్రపతిగా రాధాకృష్ణన్ ఎన్నిక

(1 వ పేజీ తరువాయి)

ఉంటుంది. రాజ్యాంగ చట్టాన్ని అనుసరించి, పార్లమెంటు ఉభయ సభలకు ఎన్నిక అయినవారు, రాష్ట్రాల శాసన సభలకు ఎన్నిక అయినవారు కలసి అధ్యక్షుని ఎన్నుకొనవలసి ఉంటుంది. ఈ నియోజకవర్గంలో కాంగ్రెసుకు చాలినంత మెజారిటీ లభించగలదని నిస్సందేహంగా చెప్పవచ్చు. అధ్యక్షుపదవికి ఎన్నికకా గోరేవారికి కాంగ్రెసు లోడ్డాటు అవశ్యం ఉండక తప్పదు. ఈ పరిస్థితి దృష్ట్యా కాంగ్రెసుకు అనుకూలమైన వ్యక్తి, కాంగ్రెసు లోడ్డాటు సంపూర్ణంగా చూరగొనగలిగిన వ్యక్తి మాత్రమే అధ్యక్షుడుగా ఎన్నిక కావడం సాధ్యం.

ఏప్రిల్ నెలలో కాని అధ్యక్షుని ఎన్నిక జరుగకపోయినా, రాజధానిలో నిష్పక్షికమైన రాజకీయ వర్గాల వారు అప్పుడే కొంత ఊహాగానం ప్రారంభించారు.

అధ్యక్షుపదవి ఒక పర్యాయం ఉత్తర భారతానికి లభిస్తే తిరువాతి పర్యాయం దక్షిణ భారతానికి లభించాలని, అవిభాగ ఉభయ ప్రాంతాలవారు వరుసగా ఈ ఉన్నతపదవి అలంకరిస్తూ ఉండాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

కాశ్మీర్‌పై దాడి భారతదేశంపై దాడి

పాకిస్తాన్ యుద్ధానికి దిగుతోందని ప్రతీకారం తప్పదని మీనన్ హెచ్చరిక

నూన్ అసత్యారోపణలకు భారత ప్రతినిధి జవాబు

న్యూయార్క్, ఫిబ్రవరి 20: కాశ్మీర్‌పై దాడిచేయడం భారతదేశంపై దాడిచేయడమే. అందువల్ల కాశ్మీర్‌పై దాడి జరిగితే ఇందుకు తగిన ప్రతికారచర్యను భారతదేశం తీసుకుంటుందని భద్రతామండలిలో శ్రీకృష్ణమీనన్ స్పష్టంచేశారు. పాకిస్తాన్ దురాక్రమణ వ్యూహ పరిరక్షణకే బ్రిటన్, అమెరికా, ఆస్ట్రేలియా, క్యూబా దేశాలు కంకణం కట్టుకొన్నాయని తెలియజేస్తూ, పాకిస్తాన్ ఆక్రమణలో వున్న కాశ్మీర్ ప్రాంతాన్ని భారతదేశంపై దాడిచేయడానికి ఒక యుద్ధ శిబిరంగా తయారుచేశారని భద్రతామండలిని హెచ్చరించారు. పాకిస్తాన్‌కు అమెరికా ఆయుధసహాయమైతే చేసిందే కాని ఈ ఆయుధాలను పాకిస్తాన్ చేత ఉపయోగించకుండా చేయించే శక్తి అమెరికాకు లేదన్నారు శ్రీ మీనన్.

పాకిస్తాన్, విదేశాంగమంత్రి శ్రీ ఫిరోజ్ ఖాన్ నూన్ చేసిన ఆరోపణలన్నిటినీ శ్రీ మీనన్ ఖండించి, యదార్థ విషయాలు ఇవి అని స్పష్టంచేశారు. గత రెండురోజులుగా రక్తపోటువల్ల బాధపడుతున్న శ్రీ మీనన్, అస్వస్థతను లెక్కచేయకుండా ఏకధాటిగా రెండుగంటలసేపు అనర్గళంగా మాట్లాడారు. ఈ ప్రసంగం పూర్తి అయ్యాక శ్రీ మీనన్ సొమ్మసిల్లి పడిపోయారు. శ్రీ మీనన్, మందుతీసికొని, మధ్యాహ్నం జరిగే సమావేశానికిహాజరుకావచ్చు, నాలుగు రాజ్యాల తీర్మానంపై ఓటింగ్ జరిగేముందు ఒకగంటసేపు మాట్లాడారు.

పాకిస్తాన్‌పై దాడిచేయాలని భారతదేశం చూస్తోందన్న పాకిస్తాన్ విదేశాంగమంత్రి ఆరోపణలో ఎంతమాత్రం నిజంలేదని శ్రీ మీనన్ బల్లగుద్ది చెప్పారు. భారతదేశం తన పొరుగు దేశంపై దాడిచేయాలని చూస్తోందనే భావాన్ని ఇతరుల కందరికీ కలుగచేయాలనే ఉద్దేశంలో భారతదేశ సైన్యాలను కాశ్మీరుకు పంపిస్తున్నారని పాకిస్తాన్ ఆరోపించింది అని స్పష్టంచేశారు.

మండలిలో శ్రీ మీనన్ మాట్లాడుతున్నంతసేపూ, ఆయన అంతరంగిక వైద్యుడు శ్రీ విలియంహోజిస్ అక్కడే ఉన్నారు. శ్రీ మీనన్ చాలా నీరసంగాఉన్నా, సహజ గాంభీర్య శైలిలోనే మాట్లాడారు. అప్పుడప్పుడు కొన్ని విషయాలను బల్లగుద్ది మరీ స్పష్టంచేశారు.

పాకిస్తాన్‌ను నివారించేశక్తి అమెరికాకు లేదు

"దిగ్బంధనానికి పేరు పెట్టుకొన్న అమెరికా భారతదేశానికిచ్చిన ఆర్థిక సహాయం విషయంలో ఎంతో జాగ్రత్తగా వ్యవహరించింది. కేవలం కొన్ని ప్రత్యేకోద్దేశాలకు మాత్రమే ఈసహాయం చేశారు. ఈసామ్మును ఖర్చుపెట్టిన ప్రతి విషయంలోనూ అమెరికా ఎంతో జాగ్రత్తగా ఉంది. కాని పాకిస్తాన్‌కు చేసిన సైనికసహాయం భారతదేశంపట్ల విధానానికి సరిగా వ్యతిరేకంగాఉంది. అసలు పాకిస్తాన్‌కు ఎంత సహాయం చేశారో అంచనా వేసి చెప్పడం కూడా సాధ్యంకాదు. కాని ఒక్కవిషయం మాత్రం చెప్పగలను. అమెరికాచేసిన సహాయంవల్ల భారతదేశ భద్రతను సవాల్ చేయడానికి అవసరమైన శక్తి పాకిస్తాన్‌కు వచ్చింది. ఈసహాయాన్ని ఎందుకు తీసికొందో అందుకు ఈసహాయాన్ని వినియోగించకుండా ఆదేశాన్ని చేయగలిగే సామర్థ్యం, శక్తి అమెరికాకు ఉన్నాయనే వాదనను భారతదేశం ఖండిస్తోంది." అన్నారు శ్రీ మీనన్.

పాకిస్తాన్‌కే ఎక్కువ ఆయుధాలు వచ్చాయి

భారతదేశం విభిజన సమయంలో బ్రిటిష్‌వారు వదలిన ఆయుధాలలో చాలాభాగం భారతదేశమే మింగింది అన్న శ్రీ నూన్ ఆరోపణను శ్రీ మీనన్ ఖండించారు. ఈవిధంగా భారత ప్రభుత్వం స్పష్టం చేయమని తమకుఅధికారం ఇచ్చిందన్నారు. ఆసమయంలో జరిగిందేమిటి? ఒక విభిజన సంఘాన్ని ఏర్పాటుచేశారు. దేశంలోని ఆయుధాలనుకూడా ఈ సంఘం భారతి, పాకిస్తానులకు పంచిందని మీకు హామీఇస్తున్నాను. అసలు నిజంచెప్పాలంటే, ఈ ఆయుధాలలో భారతదేశంకన్నా, పాకిస్తాన్‌కే ఎక్కువ వాటా వచ్చింది అని మీనన్ తెలిపారు.

పంజాబ్, పశ్చిమ పాకిస్తాన్ సరిహద్దులలో భారతదేశం తన సైన్యాలను అధిక శక్తివంతం ఏమీ చేయలేదు. సైన్యాలలో జరిపే మార్పులు మామూలుగా బ్రిటిషువారికాలంనుంచీ జరుగుతున్నదే. ఇందుకుమించి ఇప్పుడు చేసిందేమీ లేదు అన్నారాయన.

ప్రమాదం వస్తోందనిమాకు తెలుసు. కాని సైన్యాలకేంద్రీకరణకు సంబంధించి భారతదేశం ఇంతవరకూ ఒక్క నిర్ణయాన్నా తీసికోలేదు అని స్పష్టంచేశారు.

దేశరక్షణే భారతదేశ లక్ష్యం కాని మరోకరిపై యుద్ధం చేయడం భారతదేశం భావంకాదన్నారు. పైగా, భారతదేశప్రజలలో యుద్ధ సంచలనం కలుగించడమూ మాదేశ భావం కాదన్నారు.

బ్రిటిష్‌వారిని ఎదుర్కొంటే ఆ ప్రభుత్వం ఊపేక్షిస్తుందా

పత్రికలపైనా, కాశ్మీర్‌లో విదేశీయులపైనా నిర్బంధాలు ఉన్నాయన్న నూన్ ఆరోపణను ప్రస్తావించి ఇలా అన్నారు. "నేను బ్రిటిషు ప్రభుత్వాన్ని ఒక్క విషయం అడుగుతాను. బ్రిటిషు ప్రజలను ఎదుర్కొంటే, బ్రిటిషు ప్రభుత్వం ఏమీచర్య తీసికోకుండా ఊరుకుంటుందా? బహుశా శ్రీ నూన్ చెప్పిన పత్రికలన్నీ, భారతదేశ వ్యతిరేక పత్రికలు కావచ్చు."

కాశ్మీర్ శాంతి భద్రతకు భారతదేశ బాధ్యత

కాశ్మీరు భారతదేశ భూభాగమే అని శ్రీ మీనన్ పునరుద్ఘాటించారు ఈ ప్రాంతంపై దురాక్రమణ జరిగింది. ఈ దురాక్రమణనుండి ఈ ప్రాంతాన్ని కాపాడుకోవలసిన విధి భారతదేశానిది. పైగా, అక్కడి శాంతి పరిస్థితులనుకూడా సెలకొల్పవలసిఉంది. మా ప్రాంతంపై జరిగే దాడిని ఎదుర్కొనడం సమితి ప్రణాళిక ప్రకారం మావిధి, మా కర్తవ్యం. భారతదేశంలో ఏ భాగంపై దాడిజరిగినా, అదియావత్తు భారతదేశంపైనే జరిగినట్లఅని మరోమారు స్పష్టంచేయమని భారతప్రభుత్వం తెలిపింది. కాశ్మీర్‌పై జరిపే దాడి భారతదేశంపై జరిగినట్లే భారతదేశం పరిగణిస్తుంది. ఇందుకు తగిన ప్రతీకార చర్యను భారతదేశం తీసికొంటుంది అని శ్రీ మీనన్ స్పష్టంచేశారు.

కాశ్మీర్‌లో శాంతి పరిస్థితులు కలుగకపోతే, ఈ విషయమై శాంతి విధానాలను అవలంబించడానికి అవకాశం ఎక్కడుంటుంది అన్నారు ఆ మీనన్.

ఈ పరిస్థితిలో మార్పు రాకపోతే, శాంతి యుతంగా సమస్య పరిష్కారం కావడం అసాధ్యం అన్నారు శ్రీ మీనన్.

భారతదేశ సైన్యంలో పాకిస్తాన్ సైన్యం మూడోవంతు మాత్రమే ఉందన్న నూన్ ప్రకటనలో ఏమీ నిజంలేదు. అసలు నిజంగా పాకిస్తాన్‌లోని సైన్యాలవల్ల భారతదేశ భద్రతకు ప్రమాదం కలిగే అవకాశం ఉంది అన్నారాయన.

దాడిచేసినా, దాడికి గురైనా ఒకటే అంటే అర్థం?

దాడిచేసిన వారినీ, దాడికి గురైనవారినీ ఒకే విధంగా పరిగణిస్తామంటే అర్థం ఏమిటి? భారతదేశంపై పాకిస్తాన్ దాడి చేసిందని భారతదేశం చేసిన ఫిర్యాదును భద్రతామండలి ఇంతవరకూ పరిష్కరించలేదు. అని శ్రీ మీనన్ గుర్తు చేశారు.

సమితి కాశ్మీర్ సంఘం చేసిన తీర్మానాలలో పాకిస్తాన్ ఉల్లంఘించిన విషయాలను శ్రీ మీనన్ పేర్కొన్నారు. 1948 ఆగస్టు 31 చేసిన తీర్మానంలోని మొదటి అధ్యాయంలోని 'బి' భాగాన్ని పాకిస్తాన్ అమలుచేయలేదు. దీనిని సవరించి చెప్పాలంటే, యుద్ధవిరామ ఒప్పందాన్ని పాకిస్తాన్ భగ్నంచేసింది. కాశ్మీర్‌లో శాంతిభాగాన్ని మాపై నాడిచేయడానికి యుద్ధశిబిరంగా తయారుచేశారు అన్నారు మీనన్.

సమితి కాశ్మీరుసంఘం భారతదేశానికిచ్చిన వాగ్దానాలను మండలి గుర్తించాలి. ఈ సంఘం తీర్మానంపై భారతదేశం ఏ పరిస్థితిలో సంతకం చేసిందో కూడా తెలిసికోవాలి అన్నారాయన.

అసలు విషయాల నన్నిటినీ పాకిస్తాన్ మమగుపరిచింది. ఇలాచేసినదేశానికి మండలిలో స్థానంలేదు అనే విషయాన్ని గుర్తించాలి అని హెచ్చరించారు మీనన్.

ఏది ఏమైనా జమ్ము, కాశ్మీర్ రాష్ట్రం భారత అంతర్భాగమే అని శ్రీ మీనన్ మరోమారు స్పష్టం చేశారు.

పశ్చిమరాజ్యాలకు నెహ్రూ హెచ్చరిక

(1 వ పేజీ తరువాయి)

దీయుల మధ్య, విభేదాలు తెచ్చారు. ఈ దుష్టమైన విభజించి, పాలించే విధానం వల్లనే పాకిస్తాన్ ఏర్పడింది.

సామ్రాజ్య వాదులు దుష్టప్రేమ

ఇప్పుడు గూడా ఈ రాజ్యాలు, ఈ విదేశీరాజ్యాలు, బయట వుండి గూడా అటువంటి పద్ధతులనే అనుసరించడంచూస్తే నాకు ఆశ్చర్యం కల్గుతున్నది. భారత దేశంలో అనైక్యతిని, భారత ప్రజలలో బలహీనతను సృష్టించి, దేశాన్ని నాశనం చెయ్యడానికి ఆలోచనలు చేస్తూవుంటే, కోపం వస్తోంది.

విదేశీ రాజ్యాలు ఎప్పుడు భారతదేశం అంటే "ప్రేమ"ను చూపిస్తూనే వున్నాయి. ఆ"ప్రేమ" అతి విచిత్రమైంది. ఇది అంతా భారతదేశం, పాకిస్తాన్‌లమధ్య, కాశ్మీర్‌ను గురించి తగాదాను పరిష్కరించడం కోసం ఈ ప్రేమనంతా చూపిస్తున్నామంటున్నారు. అదేనాకు అర్థం కాకుండా వుంది. ఈపెద్ద రాజ్యాలు భారతదేశం అంటే, ఒలకపోస్తున్న ప్రేము, ఈక్రొత్త ప్రేమ చాలా అద్భుతంగా వుంది. భారత దేశం కంటాన్ని కోసివేయడం ఈ ప్రేమయొక్క ప్రధాన లక్షణం. ఇది తృతరాష్ట్రు ప్రేమలాంటిది. ఇది మనకు అక్కర్లేదు.

కాశ్మీరు విషయంలో భారతదేశం అంటే, ఈదేశాలు వహిస్తున్నవైఖరి అతి తమాషాగా వుంది. అసలు సంగతులు పక్కచేసి, ఈ పెద్ద రాజ్యాలజనుసూధం అయిపోతూవుంటాయి. పనికిరాని అల్పమైన సంగతులు, అసలు సంగతికివి జాతీయమైన సంగతులు, పక్కచేసి, ఆ కళ్ళు తెరుచుకుంటూ వుంటాయి.

ఇది మంచిదికాదు. ఈ పెద్ద రాజ్యాలు ఇట్లా ప్రవర్తిస్తూ వుండటం చూస్తూవున్న కొద్దీ, నాకు బాధ అధికం అవుతున్నది. కష్టంకల్గుతున్నది.

ఈ పెద్దరాజ్యాలు ఇట్లా భారతదేశం అంటే, ఎందుకు, విపరీతంగా నడుస్తున్నాయి? ఇందులో కొందరికీ భారత ప్రజలు అంటే జన్మవిరోధం వున్న వాళ్లు వున్నారు. ఈ జన్మవిరోధులకు భారతదేశం అభివృద్ధి చెందుతూవుంటే, కడుపుమంటగావుంది. భారతదేశం అన్ని విషయాలలోను స్వతంత్రంగా వుంటోంది. అది కొందరికి ఇష్టంలేదు. అసలు మనం అంటే, ఇష్టంలేనివాళ్లకు కూడా ఇది ఇష్టంలేదు.

నేను, ఇప్పుడు, ఇక్కడ, చెబుతున్నాను. భారతదేశం తన స్వతంత్ర వైఖరిని ఎన్నడూ మార్చుకోదు. తాను అనుసరిస్తున్న నిస్సంగ విధానాన్ని ఎన్నడూ వదులుకోదు, ఈ స్వాతంత్ర్యాన్ని, ఈ స్వేచ్ఛను, భారతదేశం, ఏమిఇచ్చినా వదలదు. ఎన్ని కష్టాలు వచ్చిపడ్డా, దారి తప్పదు. మనం బిక్షం ఎత్తుకొనేవాళ్లం కాదు, ఏదో విదేశంయిచ్చే డబ్బుకోసం చేసేసహాయంకోసం స్వాతంత్ర్యాన్ని స్వేచ్ఛను వదులుకోడానికి ఆది మన రక్తంలో లేదు. అది మన గౌరవానికి విరుద్ధం; మనభద్రతకు గొడ్డలిపెట్టు; మన స్వాతంత్ర్యానికి వ్యతిరేకం. ఎవరో ఇచ్చే లంచంకోసం చెయ్యరాని పని చెయ్యడం మనకు ఎప్పుడూ లేదు. ఎప్పుడూ చెయ్యం.

నాలుగు రాజ్యాల తీర్మానానికి బ్రిటన్ ప్రోద్బలం

ఇప్పుడు రష్యా వీటోచేసిన నాలుగు రాజ్యాల తీర్మానం ముఖ్యంగా బ్రిటన్ ప్రోద్బలంతో రంగంలో ప్రవేశించింది. తక్కిన రాజ్యాలు, మేమూ నీతోకలుస్తామన్నాయి. ఆ తీర్మానం మనకు అంగీకారయోగ్యంగా లేదు. కాశ్మీర్‌మీద పాకిస్తాన్ దండయాత్ర చెయ్యగా, ఆ విషయాన్ని దాచి యీ రాజ్యాలు ఈ తీర్మానాన్ని తెచ్చాయి. అందుచేత దాన్ని మనం ఆమోదించలేకపోయినాము. కాశ్మీర్‌లో పాకిస్తాన్ దురాక్రమణకు దిగింది. ఆ రాష్ట్రాన్ని దోచుకుంది. స్త్రీల మాన ప్రాణాలకు రక్షణలేకుండా చేసింది. జనాన్ని హత్యచేసింది. ప్రపంచంలో ఇంకెక్కడ ఎక్కడ ఇటువంటి పనిజరిగినా ఈ పెద్దలంతా నెత్తిన నోరుపెట్టుకొని, దాన్ని ఖండించడానికి ముందుకువచ్చిన వారే; వస్తున్నవారే. ఇక్కడకాశ్మీర్‌లో అడ్డ నీచమైన పనిచేయగా, జనసాంధ్రులుగా, ఈ పెద్దలే కబోదివేషం వేస్తున్నారు. ఎందుచేత? అని ప్రశ్నిస్తున్నాను.

భద్రతామండలినుంచి, ఎవరు, ఇక్కడకు వచ్చినా, రావచ్చు. ఆ వచ్చిన అతణ్ని భారతదేశం గౌరవంగా చూస్తుంది. కాని ఆ మనిషి ఈ రాకను గురించి భద్రతామండలిలో వ్రాస్తున్న వ్రాతలనుమాత్రం, భారతదేశం, ఏ కాలంలోనూ, అంగీకరించదు. భారతదేశంలో విదేశీ సైన్యాల ప్రవేశాన్ని సహించేది లేదని భారతదేశం ఆదినుంచీ చెబుతూనే వుంది. ఆ విదేశీ సైన్యాలకు సమితి చొక్కా తొడిగినంతమాత్రంచేత అవి విదేశీ సైన్యాలు కాకుండా పోవడం లేదు. ఆ చొక్కాతో అవి సమితి సైన్యాలు కావడంలేదు. విదేశీ సైన్యం అన్నది, ఏ పేరుతో వచ్చినా, ఇక్కడ సహించేవాడు, అందుకు అంగీకరించేవాడు లేడు.

మధ్యవర్తిత్వంపై భారత వైఖరి

మధ్యవర్తి ఏర్పాటుకు భారతదేశం అంగీకరించలేదన్న నూన్ వాదన ప్రస్తావించి మీనన్ ఇలా అన్నారు:

ఈ మధ్యవర్తిత్వానికి మామూలుగా అయితే భారతదేశం అంగీకరించి ఉండేది. కాని సమితి కాశ్మీర్ సంఘం మధ్యవర్తిత్వంతో తనకు సంబంధంలేదనే దృష్టితో వ్యవహరించింది. ఈ మధ్యవర్తి ప్రతిపాదనను భారతదేశానికి అందజేసే ముందే, బ్రిటన్, అమెరికాలకు తెలుసు. ఈ విషయంలో భారతదేశం అభ్యంతరం చెప్పింది.

ట్రూమన్ అట్లీల జోక్యం

ఈ మధ్యవర్తి నూనన సమితి కాశ్మీర్ సంఘ రహస్య సూచన. కాని ఈ ప్రతిపాదనలోని విషయాలు మాకన్నా ముందు గానే అమెరికా, బ్రిటన్‌లకు సమితిసంఘం తెలిపింది. ఆ సమయంలో అమెరికా అధ్యక్షుడు ట్రూమన్, బ్రిటిష్‌ప్రధాని అట్లీ అనవసరంగా జోక్యం కలుగచేసికొన్నారు. ఈ జోక్యాన్ని ఆత్మగౌరవం ఉన్న ఏ దేశమూ అంగీకరించదు. సమితిసంఘం మాపై ఒత్తిడి తీసికొనిరమ్మని బ్రిటన్, అమెరికాలను ఎందుకు కోరింది? ఇది చాలా అసమంజసమని అప్పుడే చెప్పాం. మరో విషయం ఏమంటే, ఈ మధ్యవర్తిత్వం అన్నది అంతర్జాతీయ సాంప్రదాయాలకు అనుగుణంగా ఉండాలి. తాను ఏ విషయాలపై మధ్యవర్తిత్వం చేయాలో మధ్యవర్తి నిర్ణయించకూడదు అని స్పష్టం చేశారు మీనన్.

భారతదేశం మండలికి ఫిర్యాదిగా వచ్చింది. రెండుదేశాల మధ్య యుద్ధానికి త్రోవదీసే పరిస్థితిని నివారించమని భారతదేశం కోరింది. ఈ విషయంపై మండలి కిమ్మనకుండా, 'జనవాక్యం', 'నిస్సైనికీకరణ' అనే రెండు పదాలనూ పట్టుకొని వ్రేలాడితే ఏమీ లాభంలేదు అన్నారు మీనన్.

సమితి కాశ్మీరుసంఘం భారతదేశానికిచ్చిన వాగ్దానాలను మండలి గుర్తించాలి. ఈ సంఘం తీర్మానంపై భారతదేశం ఏ పరిస్థితిలో సంతకం చేసిందో కూడా తెలిసికోవాలి అన్నారాయన.

అసలు విషయాల నన్నిటినీ పాకిస్తాన్ మమగుపరిచింది. ఇలాచేసినదేశానికి మండలిలో స్థానంలేదు అనే విషయాన్ని గుర్తించాలి అని హెచ్చరించారు మీనన్.

ఏది ఏమైనా జమ్ము, కాశ్మీర్ రాష్ట్రం భారత అంతర్భాగమే అని శ్రీ మీనన్ మరోమారు స్పష్టం చేశారు.

నాసర్ అధికారాల వికేంద్రీకరణ

ఈజిప్టు ప్రభుత్వ కొత్త శాసనం

కైరో, ఫిబ్రవరి 20: అధ్యక్షుని అధికారాల వికేంద్రీకరణకు వీలు కల్పించే ఒక కొత్త శాసనాన్ని ఈజిప్టు ప్రభుత్వం ప్రకటించింది.

ఈ శాసనం వల్ల ఈజిప్టు అధ్యక్షుడు తన అధికారాలను తన మంత్రులకు బదిలీ చేయవచ్చు; మంత్రులు ఈ బాధ్యతలను తమ ఉద్యోగుల పరం చేయవచ్చు కూడా.

ప్రస్తుతం ఈజిప్టు అధ్యక్షునికి విస్తృతాధికారాలు ఉన్నాయి. పరిపాలనా వ్యవహారాలను సుకరం చేయడానికి వీలుగా ఈ అధికార వికేంద్రీకరణ శాసనాన్ని రూపొందించారని తెలుస్తోంది.

సూయజ్ సమస్యపై సంప్రదింపులు

ఈజిప్టు వైముఖ్యం

లండన్, ఫిబ్రవరి 21: సూయజ్ కాలువ భవిష్యత్తుపై సంప్రదింపులు జరపడానికి తామింకా సిద్ధంగాలేమని ఈజిప్టు సమితికార్యదర్శి హామర్‌షెల్డ్‌కు తెలిపిందనీ, అందువల్ల ఈవిషయమై చర్చలకు అవకాశం ఇంకా చిక్కలేదని బ్రిటిష్ ప్రభుత్వ ఉపమంత్రి డేవిడ్ ఓర్సాస్బీగోర్ తెలిపారు.

ఆంధ్ర తెలంగాణా ప్రభుత్వోద్యోగాలు

సమన్వయానికి మూడుసంఘాల ఏర్పాటు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 21: ఆంధ్ర, తెలంగాణ, ప్రాంతాల ప్రభుత్వ సిబ్బంది స్థాయిల నిర్ణయం, ఉద్యోగాల సమన్వయం, జరిపి ఒక ఉద్యోగ పద్ధతిని రూపొందించేందుకు ప్రభుత్వం మూడు సంఘాలు నియమించింది. ఈ ఏడాది జూన్‌లోగా పనిపూర్తి కావాలని కోరింది. యస్. జి. పో. లు, సాల్టవతిరగతి సిబ్బంది వుద్యోగాలు కూడా సమన్వయ పరుస్తారు.

దేశీయానిగళాళ సంయుక్త కార్యదర్శి శ్రీ యస్. దత్తు యీ నెల 24 న వస్తున్నారు. ప్రభుత్వ కార్యదర్శి శ్రీ పుల్లారెడ్డి రాష్ట్రప్రభుత్వ ఉద్యోగుల చేతజాల స్కేళ్ళు, ఉద్యోగాల సమన్వయం గురించి వారిలో చర్చిస్తారు.

బొంబాయి మార్కెట్

బొంబాయి, ఫిబ్రవరి 21:

కెండి	రు. 188-11-0
బంగారం	108-0-0
సవరను	69-8-0
వేరుశనగ విత్తులు	32-10-0
ఆవిశెవిత్తులు రెడి	26-0-0
ఆవిశెనూనె	15-14-0
ఆముదం విత్తులు	32-6-0
వేరుశెనగనూనె	17-13-0
సైగర్ విత్తులు	28-0-0

దక్షిణ రైల్వే

నోటీసు

విశ్రాంతిగదులు ఆక్రమించుకొనుటకు ఛార్జీలు

1957 ఫిబ్రవరి 20-వ తేదీనుండి ఒక సింగిల్ బెడ

బ్రహ్మాండ విజయీభవనంద

జామూ అయిల్ — అమర్‌కోస్ అసలు గ్లూకోస్ పౌడర్ ఉత్సవమునకు బలమునకు



జామూ రబ్ — జామూ అయిల్ & రబ్ జలుబుకు, దగ్గుకు తలనొప్పులకు

అమరచంద్ శోభాచంద్
కెమిస్టులు P.B. 518 మదరాసు-3

పండిత డి.గోపాలాచార్యులవారి

జీవన్మృత్యు

ఆరోగ్యానికి బలానికి,
NEARING THE DIAMOND JUBILEE
1898 1958
ఆయుర్వేదాశ్రమం (ప్రైవేట్) లిమిటెడ్.
మదరాసు-17

ఆంధ్ర ఏజంట్లు : మెసర్సు. పి. ఆర్. క్రేడ్ ఏజన్సీస్, విజయవాడ.

Printed and Published for Nageswara Rao Estates (private) Ltd. by S. Radha Krishna, at the Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty St., Madras-1. Editor S. Sambhu Prasad.

'సైప్రస్‌లో విషయ సేకరణ తగదు'

రాజకీయ సంఘంలో బ్రిటన్ వాదం

న్యూయార్క్, ఫిబ్రవరి 19: సైప్రస్‌లోని తిరుగుబాటుదార్లకు గ్రీక్ ప్రభుత్వం సహాయం చేస్తోందని తాము చేసిన ఆరోపణలను పరిశీలించడానికి విషయ సేకరణ సంఘాన్ని సమితి ఏర్పాటు చేయకూడదని బ్రిటన్ ప్రతినిధి వాదించారు.

తాము చేసిన ఆరోపణలను తామే పరిశీలించవద్దు అనడానికి కారణం, గ్రీకు సహాయాన్ని తిక్కుణమే విరమింపచేయాలన్న కోరిక తప్ప మరొకటేమీ కాదట. ఈ ఆరోపణలను గురించి విచారణలు సేకరించి, సమితి ముందు పెట్టడానికి మరో సంవత్సరం ఆలస్యం ఔతుందట.

సైప్రస్‌లో తిరుగుబాటుదార్లకు చేస్తున్న తోడ్పాటును అరికట్టడానికి గ్రీస్ ప్రభుత్వం తీవ్రచర్యలు తీసుకోవాలని బ్రిటన్ ఒక తీర్మానం రాజకీయ సంఘంలో ప్రతిపాదించింది.

సైప్రస్ ప్రజల స్వయంనిర్ణయాధికారాన్ని గుర్తిస్తూ, ఈ దేశభవిష్యత్తును నిర్ణయించుకోవడాన్ని ప్రజలకే వదలాలనీ, తిరుగుబాటుదార్లకు గ్రీస్ సహాయం చేస్తోందన్న బ్రిటన్ ఆరోపణలను పరిశీలించడానికి ఒక విషయ సేకరణ సంఘాన్ని ఏర్పాటు చేయాలనీ గ్రీస్ ప్రతినిధి రెండు తీర్మానాలను ప్రతిపాదించారు.

ఐతే, బ్రిటన్ చేసిన ఆరోపణలను పరిశీలించడానికి వేసేసంఘానికి బ్రిటనే వ్యతిరేకించింది.

సైప్రస్ విషయంలో బ్రిటిష్, టర్కీ ప్రతినిధుల ప్రసంగం నైతిక సూత్రాలకు, న్యాయ సూత్రాలకు కూడా విరుద్ధంగా ఉందని గ్రీక్ విదేశాంగమంత్రి శ్రీ అలెగ్జాండ్రోపౌలోస్ అన్నారు.

బ్రిటన్ ప్రతినిధి శ్రీనోయెల్ ప్రసంగాన్ని ఖండిస్తూ, సైప్రస్ ప్రజలు ఎన్నో కష్టాలు కలుగుతాయని తెలిసినా, స్వాతంత్ర్యాన్నే కోరారనీ, అందువల్లనే శ్రీనోయెల్ అంత కోపంగా మాట్లాడారనీ అన్నారు.

అమెరికా నిరాకరణ

సైప్రస్ పరిష్కారానికి గ్రీస్, బ్రిటన్‌లు ప్రతిపాదించిన తీర్మానాలలో ఏ ఒక్కటీ సమస్యా పరిష్కారానికి అనువుగా లేదని ఈ తీర్మానాలను అమెరికా ప్రతినిధి నిరాకరించారు.

బ్రిటిష్ ప్రభుత్వంపై కార్మికపక్ష విమర్శ

లండను, ఫిబ్రవరి 19: తువాకులు చూపి సైప్రస్‌ను బలవంతంగా కామన్వెల్త్‌లో ఉంచరాదని కార్మికపక్ష నాయకుడు జేమ్స్ కాలాగన్ అన్నారు. కామన్వెల్తులో ఉండాలని స్త్రీలను, పురుషులను నిర్బంధించలేమనీ, వారు మనతో ఉండాలని భావిస్తే, వారు అంగీకరించేటట్లు మనం వ్యవహరించాలనీ ఆయన బ్రిటిష్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

టాంగన్యికాలో బ్రిటన్ కార్యవిధానం తెలపాలి

న్యూయార్కు, ఫిబ్రవరి 19: ధర్మకర్తృత్వంలో ఉన్న ప్రాంతాలన్నిటిలోనూ పెద్దదైన టాంగన్యికాలో ఏవిధానం అనుసరించదలచిందో బ్రిటన్ ప్రకటించాలి అంటూ సమితి ధర్మకర్తృత్వ సంఘం ఇవాళ తీర్మానం చేసింది. సైట్రీ ప్రవేశపెట్టిన ఈతీర్మానానికి అనుకూలంగా 85 వోట్లు ప్రతికూలంగా 14 వోట్లు వచ్చాయి. నలుగురు వోటు చెయ్యలేదు.

హైదరాబాదులో సైకిల్ రిక్షాలపై కార్పొరేషన్ విధానం మార్పు

ఈ నెలలో వచ్చిన రిక్షాలన్నింటిని రిజిస్టరు చేయించడానికి నిర్ణయం

టాంగన్యికాలో స్వపరిపాలన స్వాతంత్ర్యం పెంపొందించడానికి కృషిజరగాలి అంటూ, బ్రిటన్ అనుసరించదల్చిన విభానం ఏమిటో ప్రకటించాలని సూచించే ఈ తీర్మానాన్ని సమితి సర్వ సభ్య సమావేశం ఇంకా ఆమోదించాలి.

హైదరాబాదు, ఫిబ్రవరి 20: హైదరాబాదు నగరపాలక సంఘం నిన్న సాయంత్రం మేయరు శ్రీ బి. కిష్టప్‌లాల్ అధ్యక్షతన సమావేశమై గత సంవత్సరం చేసిన నిరయము అనుసరించి రిజిస్ట్రేషను నిరాకరించిన 500 సైకిలురిక్షాలను రిజిస్ట్రేషను చేసుకోనీయాలని వచ్చే నెలరోజుల్లోగా కోరినన్ని రిక్షాలని రిజిస్ట్రేషను చేసుకోనీయాలని తీర్మానించినది.

ఈ తీర్మానాన్ని కాంగ్రెస్ పక్షనాయకుడు శ్రీ ముక్బుల్ అహ్మద్ జామై ప్రతిపాదించగా శ్రీ చంద్రభాను (కాం) బలపరచారు.

ఒకవిధానింగా చూస్తే పాలక సంఘం చేసిన తీర్మానం పూర్వవిధానానికి పూర్తిగా విరుద్ధంగా ఉన్నది.

తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ శ్రీ జామై యిలా అన్నారు.

"కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల విధానాన్ని అనుసరించి రిక్షావాడికం రద్దు చేసే ఉద్దేశ్యంతో ప్రతిసంవత్సరం 500 చొప్పున రిక్షాలు రిజిస్ట్రేషను నిరాకరిస్తూ రిక్షాల సంఖ్యను తగ్గించాలని నగరపాలక సంఘం గతసంవత్సరం తీర్మానించినది.

నగరంలో పోలీసు లెక్కప్రకారం 16000 వరకు రిక్షాలు ఉన్నవి వాటిపై రాత్రి పగలు 30000 వైగా ఉపాధి కలిగించుకొని జీవిస్తున్నారు.

500 రిక్షాలను తగ్గించడ మంటే దాదాపు వెయ్యిమందికి నిరుద్యోగం కల్పించడమన్న మాట. వీరికి వేరే ఉద్యోగం కల్పించడంలో రాష్ట్రప్రభుత్వం సహాయపడడానికి అంగీకరించినందునే వాటిని తగ్గించడానికి పాలక సంఘం అంగీకరించినది. కాని అది జరగనందున వేయిమంది నిరుద్యోగులు కావడమేకాక పాలక సంఘానికి ఆదాయంకూడా తగ్గినది. అందుకని 500 కేకాక రిజిస్టరు కాని రిక్షాలు నగరములో యింకా చాలా ఉన్నందున వాటికి కూడా రిజిస్ట్రేషను అవకాశము యివ్వాలని పాలకసంఘం స్థాయి సంఘం తీర్మానించినది. "అయితే ప్రభుత్వ విధానాన్ని గమనించివచ్చే ఆర్థిక సంవత్సరములో నగరములో ఉండవలసిన రిక్షాలసంఖ్యను నిర్ణయించే హక్కు పాలకసంఘానికి ఉంటుంది" అను సవరింపుతో తీర్మానాన్ని అంగీకరించమని సభ్యులను కోరుతున్నాను.

స్థాయిసంఘ తీర్మానం ప్రభుత్వ విధానానికి విరుద్ధమైనదని కౌన్సిలర్ శ్రీ జామై అన్నారు. తరువాతి తీర్మానం బహుజనాభిప్రాయముతో ఆమోదించబడినది.

తరువాత నగరములోని సైకిళ్లు, సైకిలు రిక్షాలు రిజిస్టరు అయ్యేవరకు బండ్లపన్ను చట్టం అమలుపరచడాన్నివాయిదా వేయాలని శ్రీ బన్సీలాల్ చేసిన ప్రతిపాదనపై సుదీర్ఘ చర్చ జరిగిన అనంతరం నిర్ణయాన్ని సభ్యులు మరొక సమావేశానికి వాయిదా వేశారు.

బండ్లపన్ను చట్టంక్రింద అర్హతగల అన్ని బండ్లను ఇక పోలీసుశాఖవారే రిజిస్టరు చేస్తారు. ఇందువల్ల నగరపాలక సంఘానికి లక్షన్నర రూపాయలు నష్టం వస్తుంది. చట్టంచేసినసంవత్సరమైనా దానిక్రింద అవసరమైన నిబంధనలురూపొందించనందునఇంతవరకు ఇది అమలులోకి రాలేదు. చట్టం చేసినతర్వాత దానిని అమలు జరుపవద్దు అంటే సబబుగా వుండదు. కాబట్టి దానిక్రింద చేయాలిసిన నిబంధనలను రూపొందించడంలో ఇంతవరకు జరిగిన ఆలస్యాన్ని మరికొంతకాలం జరుపమని పాలకసంఘం వారు ప్రభుత్వాన్ని కోరదలచారు.

'దేశమర్యాద కాపాడిన ధీరుడు'

మీనన్ త్వరగా కోలుకోవాలని చటర్జీ ఆకాంక్ష

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19: దేశంలో అన్ని వర్గాల ప్రజలు, అన్ని పార్టీల నాయకుడు, సమితిలో భారతి ప్రతినిధి శ్రీ కృష్ణమీనన్ త్వరలో ఆరోగ్యాన్ని కోలుకోవాలని మనసా కోరుకోవాలని హిందూమహాసభ అధ్యక్షుడు శ్రీ ఎన్. సి. ఛటర్జీ నేడు ఒక ప్రకటన చేశారు.

కాశ్మీర్‌ను గురించిన భారతి దేశం వాదాన్ని శ్రీ కృష్ణ మీనన్ అతి స్పష్టంగా, అతి సమర్థంగా భద్రతా మండలిలో ప్రసంగించారు. ఒంటి చేతిమీద భారతదేశం పోరాటాన్ని ఆయన అక్కడ సాగించారు. చుట్టు సామ్రాజ్యవాదులు, భారతదేశం అంటే గిట్టక విరోధాన్ని పూనివుండగా, భారతదేశం, పాకిస్తాన్‌లమధ్య విరోధాన్ని తీసుకురావాలని ప్రయత్నిస్తూవుండగా, శ్రీ మీనన్ అసహాయశూరుడై భారతదేశం మర్యాదను, సమితి మర్యాదను గూడా కాపాడి, ప్రపంచ శాంతికి, ప్రపంచ ప్రజకు సేవజేస్తున్నారు.

సమితిని సామ్రాజ్యవాది దేశాలు తమ ప్రచారవేదికగా వాడుకుంటున్న ఈ సమయంలో శ్రీ మీనన్ చేస్తున్న సేవ సమితికే గాక, ప్రపంచానికి గూడా అమూల్యమైంది. సమితి ప్రచార సాధనంగా రూపొందకుండా ఆయన చేసిన కృషి చేస్తున్న కృషి నిరుపమానమైనది.

ఒక కష్టమైన విషయం సంప్రాప్తమైనప్పుడు దాన్ని గూర్చి వాదించడం అంటే ఏమిటో తెలిసిన వాళ్ళకు మాత్రమే శ్రీమీనన్ భద్రతామండలిలో చేసిన పని ఏమిటో తెలుస్తుంది. ఇప్పుడు ఆయన ఆరోగ్యం బాగుపడి భారతదేశం తరపున అంతర్జాతీయ రంగంలో ఆయన చేస్తున్న కృషి నిర్విఘ్నంగా సాగుతుందని నేను ఆశిస్తున్నాను. ఆయన ఆరోగ్యాన్ని త్వరలో బాగుచేయవలసిందని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను.

పాకిస్తాన్ అసత్యప్రచారం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19: కారాగార బద్ధుడైన షేక్ అబ్దుల్లాకు విషమివ్వాలని కుట్ర జరిగిందనీ, కాని అది ఫలించలేదనీ నిన్న పాకిస్తాన్ పత్రికలు ప్రచురించినవార్త పూర్తిగా అబద్ధం అని కాశ్మీరు ప్రభుత్వం ప్రకటించింది. శ్రీ అబ్దుల్లా ఆరోగ్యంగా ఉన్నారని తెలిసింది.

జోర్డాన్ సైన్యంలో బ్రిటిష్ ఉద్యోగులు లేరు

అమ్మాన్, ఫిబ్రవరి 19: జోర్డాన్ సైన్యంలో బ్రిటిషు ఉద్యోగు లందరినీ తొలగించి వారిస్థానే జోయులను నియమించారని, ప్రధాని శ్రీ నబుల్సీ పార్లమెంటులో తెలియచేశారు.

జోర్డాన్‌లో పత్రికలపై నిషేధం తొలగింపుపై ప్రశ్నకు జవాబిస్తూ, త్వరలోనే రాజకీయ పక్షాలకు పత్రికలు ప్రచురించే అనుమతులు ఇవ్వగలరని చెప్పారు.

ఫిలిప్పైన్స్ కమ్యూనిస్టు పార్టీపై నిషేధం

మనిలా, ఫిబ్రవరి 19: కమ్యూనిస్టు పార్టీ మొదలైన, గూఢచర్యాలు జరిపే పార్టీ లన్నిటినీ నిషేధించే ఒకశాసనం ముసాయిదాను ఫిలిప్పైన్స్ అధ్యక్షులు ప్రకటించారు. దీనిని కాంగ్రెస్‌లో ప్రవేశపెడతారు.

చైనాయుద్ధ నౌక ముంపు

తైపే, ఫిబ్రవరి 19: మత్సు ద్వీపానికి ఉత్తరాన చిన్న నౌకా పోరాటంలో రెండు జాతీయ చైనా యుద్ధనౌకలు ఒక కమ్యూనిస్టు చైనా యుద్ధనౌకను ముంచివేసినవనీ, మరొక నౌకపై దెబ్బతీసినవనీ, ఫార్మోజా నౌకాకార్యాలయం ప్రకటించింది. మత్సు ద్వీపం పూర్వానికు 40 మైళ్లు తూర్పువున్నది.

మాస్కో ఆహ్వానాన్ని బ్రిటిష్ ప్రధాని తిరస్కరించరు

లండన్, ఫిబ్రవరి 19: మాస్కో ఆహ్వానాన్ని తిరస్కరించబోరని, బ్రిటిష్ ప్రధాని శ్రీ మాక్మిలన్ కామన్స్ సభలో ఒకరి సూచనకు జవాబుగా చెప్పారు. మాస్కో వెళ్ళే విషయం వీలుపడుతుందని తోచినప్పుడు రాష్ట్ర ప్రధానికి వ్రాయగలరని ఇదివరలో శ్రీ మాక్మిలన్ శ్రీ బుల్గానిన్‌కు వ్రాశారు.

"వేతనాలు పెంచడంలో ఆలస్యం ఉపాధ్యాయులకు ప్రాణాంతకం"

రాష్ట్రప్రభుత్వ వైఖరి విమర్శిస్తూ ఉపాధ్యాయ సమాఖ్య అధ్యక్షుని ప్రకటన

విజయవాడ, ఫిబ్రవరి 18: "కేంద్ర ప్రభుత్వం చేసిన సూచనల మేరకు ప్రాథమికోపాధ్యాయుల వేతనాలు పెంచడానికి అన్నిరాష్ట్రాలు సమ్మతించినా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందుకు ఒడంబడలేదు. రాష్ట్రప్రభుత్వానికి ఉన్న ప్రత్యేకమైన ఇబ్బందులు ఏమిటో తెలియదు. ఈ సమస్య పరిష్కరించడంలో కాలవిలంబనం చేయడం విషాద పరిణామాలకు దారితీయగలదు" అంటూ ఆంధ్రప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయ సమాఖ్య అధ్యక్షుడు శ్రీ చెన్నుపాటి లక్ష్మయ్య ఒక ప్రకటన చేశారు.

ఆయన ప్రకటనలో ఇంకా ఇలా ఉన్నది: ప్రాథమికోపాధ్యాయుల వేతనాలు పెంచేవిషయమై ప్రభుత్వం ఒక నిర్ణయానికి రావడానికి వ్యవధిచ్చాలనని, ఈలోగా ఉపాధ్యాయులు తొందరపడుతున్నారని రాష్ట్రప్రభుత్వ విద్యాశాఖ మంత్రి భావిస్తున్నట్లు ఆయన ఇటీవల చేసిన ప్రకటనవల్ల గోచరిస్తున్నది. ఈ సమస్య ఈ నాటిదికాదు. పది సంవత్సరాలుగా ఉన్నది. 1954 లో కుప్పుస్వామి సంఘం సూచనల మేరకు ఉపాధ్యాయుల వేతనాలు పెంచడానికి ప్రభుత్వం నిర్ణయించినదని అప్పుడు విద్యాశాఖ మంత్రిగా ఉన్న శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు ప్రకటించారు. అవసరవస్తువుల ధరలు విపరీతంగా పెరిగినవి. "స్వల్ప వేతనాలతో జీవితాలు గడుపుకొనలేక కొందరు ఉపాధ్యాయులు ఆత్మహత్యకు పూనుకున్న విషాదగాథలు ఉన్నవి." ఇట్టి పరిస్థితులలో కూడా ఉపాధ్యాయులు శాంతము, సహనము ప్రదర్శిస్తున్నారు. సంగంఖర్చు కేంద్రం భరించడానికి అంగీకరించిన కారణం చేత ఇప్పటికి అయినా ఉపాధ్యాయుల వేతనాలను రాష్ట్రప్రభుత్వం పెంచుతుందని ఉపాధ్యాయులు ఆశించారు. అది జరుగలేదు. విద్యాశాఖ కార్యదర్శి మరి అయిదేళ్ళవరకు అట్టి అవకాశం లేదని కూడా సూచించారు.

సగటు హాజరుసంఖ్య పెంచడం మూలంగా 15,000 మంది ఉపాధ్యాయులకు ఉద్యోగాలు పోతవి. దానివల్ల 7,50,000 రూపాయలు ఖర్చు తగ్గుతుంది. తతిమ్మా 45 వేలమంది ఉపాధ్యాయుల వేతనాలు పెంచితే ప్రభుత్వానికి సాలుకు మరి 5,40,000 రూపాయలు ఖర్చు అవుతుంది. రాష్ట్రప్రభుత్వం వాటా దానిలో సగం.

"ఉపాధ్యాయులు నిరుద్యోగులు అవుతున్నారు. బిడ్డల విద్యకు ప్రమాదం వచ్చినది. ఈ ప్రమాదాన్ని మంత్రి గుర్తించినట్లు కనుపించదు."

"ఈ జనవరినెలలో విశాఖపట్టణంలో ఒక ఉపాధ్యాయుడు జీవితం గడుపుకొనలేక సముద్రంలో మునిగి మృతి చెందాడు." బయటపడకుండా ఉన్నా అనేకులు అట్టి పరిస్థితులలోనే ఉన్నారు. ఈ విషమపరిస్థితులలో ఉపాధ్యాయులు నిరాహారదీక్ష పూనడం తప్పనిసరి అయినది. వేతనాలు వెంటనే పెంచి, సగటు హాజరు సంఖ్యను తగ్గించాలంటూ శ్రీ లక్ష్మయ్య ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

నిరాహారదీక్ష

ఫిబ్రవరి 14 న ఈ క్రింద సూచించిన కేంద్రాలు, గ్రామాలలోని ఉపాధ్యాయులు నిరాహారదీక్ష పూని పాఠశాలలలో పనిచేసినట్లు వార్తలు వచ్చినవి:

నందిగామ, చింతలపాడు, చందర్లపాడు, కోనాయపాలెం, జగ్గయ్యపేట, పెనుగంచిప్రోలు, గోపినేనిపాలెం, వత్సవాయి, కంచికచర్ల, జుజ్జూరు, వీరులపాడు కేంద్రాలు.

ఎలమంచిలి, కొండికర్ల, వక్కపల్లి, నాయకరావుపేట కేంద్రాలు.

రేపల్లె తాలూకాలో 18 కేంద్రాలకు చెందిన 500 మంది ఉపాధ్యాయులు.

ఏలూరు పట్టణంలో 18 మంది ఉపాధ్యాయులు.

అల్లూరు గ్రామంలో 50 మంది ఉపాధ్యాయులు. అల్లూరు కేంద్రం గ్రద్దగుంట, గోగులపల్లి, నర్రవాడ, పూడి గ్రామాలు.

చిత్తూరు పట్టణం.

అమలాపురం తాలూకా జగన్నాథపురం, రంగాపురం గ్రామాలు.

నరసారావుపేట తాలూకా దేచవరం గ్రామం, రూపెనగుంట్ల గ్రామాలు.

బాపట్ల గ్రామంలో అన్ని పాఠశాలలలోని ఉపాధ్యాయులు.

అనిగండ్లపాడు తాలూకా.

విజయవాడ తాలూకా కవులూరు, కొండపల్లి, ఇబ్రహీం పట్టణం, మూలపాడు, కొండూరు, వణుకూరు, కోలవెన్ను, కేంద్రాలు. విజయవాడ పట్టణము.

గణపవరం, నిడమర్రు, పిప్పర, నవాబుపాలెం, మాధవరం, నల్లజర్ల, పెంటపాడు, ఆకివీడు, ఆకేడు, ఉండి కేంద్రాలు.

వెంకటేశ్వర విశ్వకళాపరిషత్ సెనేట్

గుడివాడ, ఫిబ్రవరి 17: శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయానికి పాఠక సంస్థల తరపున సెనేట్ సభ్యుడుగా శ్రీ కటారి సత్యనారాయణరావు ఎన్నికయ్యారు.

ఈయనతో శ్రీ యస్. వి. యస్. ప్రసాద్, డాక్టర్ శంకరయ్య పోటీ చేశారు. (స్వ. వి.)

సారా నేరానికి 5 గురి అరెస్టు

భీమవరం, ఫిబ్రవరి 18: పోలీసు ఇన్‌స్పెక్టరు శ్రీ అప్పారావు పోలీసు సిబ్బందితో ఇక్కడికి అరుమైళ్ళ దూరంలో ఉన్న ఉండి గ్రామానికి సమీపంగా దాడి జరిపి, 100 గాలన్ల వాష్, ఏడు సారా బట్టీలు పట్టుకొన్నారు. ఈ సందర్భంలో పోలీసులు అయిదుగురిని అరెస్టు చేశారు. స్వ. వి.

మదరాసు వార్తలు

మద్రాసు, ఫిబ్రవరి 20: రాష్ట్రపతి సంబంధమైందలియూర్ తమిళ నాటక కళకు చేసిన అపారఘనసేవకై ఆయనను సన్మానించుటకు మద్రాసు రాష్ట్ర సంగీతనాటక సంఘం యాజమాన్యమున శనివారం 23 తేదీ సా 6 గం త్యాగరాయనగరు వాణీ మహాలులో సభ జరుగుతుంది. మద్రాసు గవర్నరు శ్రీ వి. జే. జాన్ యీసభకు అధ్యక్షతవహిస్తారు.

* * *

మహాశివరాత్రి నిమిత్తం యీనెల 27 తేదీ కన్నిమారా గ్రంథాలయానికి సెలవు.

* * *

మద్రాసు కేంద్ర పారిశ్రామిక వస్తుప్రదర్శనానికి 1956-57 సం॥ కార్పొరేషను యిచ్చిన వెయ్యి రూపాయల ధనసహాయాన్ని మద్రాసు ప్రభుత్వం ఆమోదించినది.

* * *

నిన్న శ్రీ పెరంబుదూరు సమీపం గావస్తున్న లారీ రోడ్డు మరమత్తుకు గాను వేర్చి ఉన్న రాళ్ళమీద ఎక్కడంవల్ల జరిగిన ప్రమాదంలో డ్రైవరు సుబ్రహ్మణ్యం క్లీనరు పెరుమాళ్ గాయపడ్డారు. డ్రైవరుకు కొంత బలంగా గాయాలు తగిలాయి.

* * *

దక్షిణ రైల్వే బాలభటుల సంఘం యాజమాన్యమున బేడెన్ పవెల్ జన్మదిన కతి వార్షికోత్సవం ప్రపంచ బాలభటుల సంస్థ సువర్ణోత్సవందక్షిణరైల్వే బాలభటుల సంఘం రజతోత్సవాలు ఫిబ్రవరి 22, 23 తేదీలలో పెరంబూరు రైల్వే ఇన్‌స్టిట్యూట్ ఆవరణలో జరుగగలవు. రైల్వే ప్రధాన అధికారులందరూ పాల్గొంటారు.

* * *

సేలం వృద్ధాచలం రైలుమార్గంలోని చిన్న సేలను కెంగల్పట్టుతో కలపటానికి గాను మీటరుగేజి మార్గం వేసేందుకు 'ట్రాఫిక్ సర్వే రైల్వే బోర్డు అనుమతి మీద గత జనవరి 14 తేదీ ప్రారంభమైయిపుడు సాగుతోంది. ఈ మీటరుగేజి మార్గం దాదాపు 120 మైళ్ళు పొడవు గలిగి ఉంటుంది.

ఈసర్వే పని సుమారు 10 నెలలు జరుగగలదు.

* * *

మున్నడియాన్ అనేవాడు యీవాళ ఉదయం రాయపురంలో లారీ ప్రమాదానికి గురియై ఆగాయాలవల్ల స్టాన్లీ ఆసుపత్రిలో మరణించాడు.

కలవపూడి అగ్రహారంలో విశ్వేశ్వరస్వామి కల్యాణం

గుడివాడ, ఫిబ్రవరి 16: గుడివాడ తాలూకా కలవపూడి అగ్రహారంలో ఈనెల 10 వ తేదీ నుండి 14 వరకూ శ్రీ విశ్వేశ్వరస్వామి కల్యాణోత్సవాలు దేవస్థానంలో జరిగాయి. ఈ సమయంలో శ్రీ వెంకటరామ నాట్యమండలి, కూచిపూడివారు ఉషాపరిణయం, రుక్మాంగద, ప్రహ్లాద అనే నాటకాలు ప్రదర్శించారు. మూడవరోజున రథోత్సవం, ఊరేగింపు జరిగాయి. చుట్టుపట్ల గ్రామాలనుండి వచ్చిన ప్రజలకు గ్రామస్థులు అవసరమైన ఏర్పాట్లు చేశారు. (స్వ. వి.)

శ్రీ వైరముడి బ్రహ్మోత్సవము

మేల్కోటె (మైసూరు) ఫిబ్రవరి 19: దక్షిణ బదరికాశ్రమమైన ఈ మేల్కోటె తిరునారాయణ భవనములో శ్రీ కైశిక నుండి బ్రహ్మోత్సవము మార్చి 7 నుంచి 19 వ తేదీ వరకు జరుగుతుందని శ్రీ బి. వి. రాఘవాచార్య స్వామి తెలియపరచుచున్నారు.

Kirloskar ఇనుప నేగులు అనేక విధములు దొరకును



కిరలోస్కర్ నేగులు ఈదేశమందల ప్రఖ్యాతము చందినవి. వాటి నిర్మాణము బహుధారుఢ్యము గాను, శాస్త్ర రీతిగా నిర్మింపబడి యుండటవల్ల, అనేక సంవత్సరములవరకు ఉపయుక్తములుగా ఉన్నవి.....

కిరలోస్కర్ బ్రదర్స్ లి., కిరలోస్కర్ వాడి సతారా జిల్లా.

నమ్మకమునకు పారమైట్ లేబిలు తప్పక చూచుకొనండి



ఇండియాలో 35 ఏండ్ల పైగా తయారు చేయబడుతున్న కేబిల్

ఇండియన్ కేబిల్ కం

బ్రిటిష్ ఇన్‌సులేటెడ్ కాలెండర్స్ కేబిల్స్ లిమిటెడ్
హెడ్డాఫీసు: 9, హేర్ స్ట్రీట్, కలకత్తా
ఫ్యాక్టరీ: తాతానగర్

బ్రాంచీలు:
అహమ్మదాబాద్, అంబాలా, బెంగుళూరు, బొంబాయి, కోయంబత్తూరు, జంషెడ్‌పూర్, కాన్పూర్, మద్రాసు, నాగపూర్, న్యూఢిల్లీ, సికింద్రాబాద్.

FDS SRPV

అధునాతనమైన నగలు, వానితోపాటు చేతిగడియారం

అందమైన నగలకోసం సర్వదా సురాజ్‌మల్స్‌కు వచ్చి, మీకు తగినరకం ఎన్నుకొండి.

మీ జీవిత పర్యంతం నమ్మకంగా పనిజేస్తూ వుండడానికి యూనివర్సల్ — జెనీవాను నిస్సందేహంగా సురాజ్‌మల్స్‌లో అడగండి.

టెలిగ్రాము: "సురాజ్‌మల్స్"

Surajmals PIONEERS OF INDIA'S JEWEL TRADE
313, ESPLANADE, MADRAS

టెలిఫోన్ నం. 2250.

సురాజ్‌మల్స్ ఇండియాలో రత్నం వ్యాపారానికి పైనీరులు. — 313, ఎస్ప్లనేడ్, మద్రాసు.

అన్నపూర్ణా వారి... తోడుదొంగలు 7 వ. వారం

కూటలు, పాటలు పుస్తకము 50 వ రోజున వెలువడును. వలయువారు యీ చిత్రము ప్రదర్శించుహాలువారిని గాని, విశాలాంధ్ర ప్రచురణాలయము బకింగుహాం పేట పోస్టు విజయవాడ గాని విచారింపవలెను.
వెల 0—6—0, పోస్టేజి అదనము.